# విశ్వాస సంబంధమైన
# మంచి పోరాటము పోరాడుము

అభ్యాసపూర్వక వివరణ


## పాస్టర్. రిచ్ సివో


1 & 2 తిమోతి పత్రికలు


ఆల్ ఫర్ క్రైస్ట్ పబ్లికేషన్స్

తెలుగు అనువాదం : *బ్రదర్. బలరాం పాల్ చింతాడ*

Copyright © 2011 by Richard Sivo

Publication and Arrangement by All For Christ Publishing
Pastor Richard Sivo, Author
Editing Team: Ruth Baechlin, Lillian Clark, Linda Marotto

Cover Design by Ashley A. Sivo

All Scripture quotations in this book are taken from the King James Version of the Bible, unless otherwise noted.

Dear readers: This handbook is designed to aid in your study of God's Word and as you seek to apply God's principals to your Christian walk. If we may assist you in any way, please contact us at:

New Durham Chapel
225 New Durham Road
Piscataway, New Jersey 08854-5400
732-287-1507
www.newdurhamchapel.org

We encourage the reproduction of this material for instructional purposes, but we ask that you respect the hard work, dedication, and intention of the author and publisher.

For Copies Contact:

**Pastor Balaram Chintada**
PHILADELPHIA MISSIONS
2-147, Visakhanagar Colony,
Jammu Narayana Puram,
Vizianagaram, A.P. India, 535006
Phone : 91+9440070852, 91+9491571943
E-Mail : chintadabalaram@rediffmail.com
paulnpadma@gmail.com

Library of Congress Cataloging-in-Publication Data
Sivo, Richard, 1957
All For Christ Publishing

ISBN 13-978-0-615-51730-8

Printed at: Visakhapatnam, Andhra Pradesh, India.

# విషయసూచిక


| | |
|---|---|
| ముందుమాట | 5 |
| కృతజ్ఞతలు | 6 |
| ఉపోద్ఘాతము | 7-8 |
| **1 తిమోతి** | |
| దైవ చిత్తము చేయుటకు ఇష్టపడే సేవకుడు | 9 |
| ధర్మశాస్త్రము యొక్క ఉద్దేశ్యము | 10 |
| క్రీస్తు ద్వారా మాత్రమే | 11 |
| విపత్తులు చుట్టుముట్టినప్పుడు | 12 |
| కోరబడుచున్న దేవుని అభీష్టములు | 13 |
| అణుకువ గల స్త్రీ యొక్క సౌందర్యము | 14 |
| మనుష్యుని యొక్క కొలత | 15 |
| పరిచారకుని స్వభావము గల నాయకత్వము | 16 |
| దేవుని సంఘములో మన ప్రవర్తన | 17 |
| కడవరి దినముల యొక్క గురుతులు | 18 |
| దైవభక్తిని గూర్చిన తర్ఫీదు | 19 |
| మాదిరి జీవితము వలన కలుగు స్థిరమైన ఫలము | 20 |
| దైవికమైన సంబంధములను అభివృద్ధి చేయుట. | 21 |
| బీదలకు సహాయము చేయుట | 22 |
| వ్యక్తిగత పరిశుద్ధతను అనుసరించుట | 23 |

సంతుష్టి నొందుటలో నుండు ఆనందము 24

ధనాపేక్ష వలన కలుగు ముప్పు 25

పరలోక ధనము 26

**2 తిమోతి**

సమర్పించబడిన జీవితము 27

నీలోనున్న వరమును ప్రజ్వలింపజేయుట 28

నేను ఒప్పించబడుచున్నాను. 29

రాజును సేవించుటకు సహకారము ఆవశ్యకము 30

యేసుక్రీస్తును జ్ఞాపకము చేసికొనుము 31

సత్య వాక్యమును సరిగా ఉపదేశించుట 32

యౌవనేచ్ఛలనుండి పారిపోవలసిన ప్రాముఖ్యత 33

మనము అంత్య దినములలో జీవించుచున్నామా ? 34

క్రీస్తు మహిమకై శ్రమలనుభవించుట 35

అంతర్జాతీయ రహదారి - పరలోకానికి విశాల మార్గము 36

బాగుగా ముగించుట 37

మనము ముగింపునకు వచ్చుచున్నాము 38

పరలోకము కొరకు ఆతురతతో ఉన్నారా ? 39

చివరి ఆజ్ఞ 40

రచయిత గూర్చి 41

# ముందుమాట

**మహోన్నతమైన దేవుని యొక్క సేవకుడా,**

తండ్రియైన దేవుని నుండియు, మన రక్షకుడును, ప్రభువైన యేసుక్రీస్తు నుండియు, కృపా, కనికరము సమాధానము నీకు కలుగును గాక ! ఆయన రాకడ దినము సమీపించినందున తన మహిమ, ఘనత కొరకు విలువైన ఆత్మల సంపదను తెచ్చుటకు మీరందరు చురుకుగా తండ్రి యొక్క పనిలో నిమగ్నమైయున్నారని నమ్ముచున్నాను. ఆయన రాకడ లేదా మన చివరి ఊపిరి ఏది ముందువచ్చినా, అంతవరకు ఆయన ప్రధానాజ్ఞను నెరవేర్చుట యందు మనమందరమూ నమ్మకముగా ఉందుము. హల్లెలూయా !

పాస్టర్ రిచ్ సివో గారు తలపెట్టిన ఈ పుస్తకమునకు ముందుమాట వ్రాసే భాగ్యము నాకివ్వబడుట ఆశీర్వాదముగా భావిస్తున్నాను. తిమోతి పత్రికలను క్షుణ్ణముగా అవగాహనచేసికొనుటలో మనందరికీ సహాయకరమైన పనిముట్టుగా నుండునట్లు పరిశుద్ధాత్మ నడిపింపులో ప్రార్థన పూర్వకముగా ఇది సిద్ధపరచబడినది. ఈ వాఖ్యాన కూర్పులను సిద్ధపరచుటలో ఎంతో పరిశీలన, శ్రమ ఉంది. మనలందరని ఉన్నతమైన దైవసేవకులుగా మార్చనున్న ఈ పత్రికలపై, పాస్టర్ సివో గారికున్న లోతైనదృష్టిని బట్టి దేవుని నేను స్తుతిస్తున్నాను. తాను బోధించు విషయాలన్నియు మనకు క్షేమాభివృద్ధి కలుగజేయాలని ప్రార్థిస్తున్నాను. అవును ఇది జరగాలంటే ఈ పత్రికలలో నున్న ప్రకారము మనము నడుచుకోవాలి, కేవలము మాటలు మాట్లాడటము కాదు. కేవలము వినేవారముగా కాదుగాని, దేవుని చిత్తమును చేయువారముగా మనముండాలి.

ప్రియమైన పాస్టరుగారు ఎంతో ప్రేమతో తయారుచేసిన వాఖ్యాన కూర్పుల సహాయముతో ఈ పత్రికలను మరలా మరలా తప్పనిసరిగా చదివి, మనమే పత్రికలుగా అవ్వాలి (2 కొరింథీ3:3). అప్పుడు మాత్రమే దేవుడు మనయందు ఆనందిస్తాడు మరియు ప్రియులైన పాస్టర్‌గారు చేసిన శ్రమకు ఫలము కలుగుతుంది.

ఈ పత్రికలు అపోస్తలుడైన పౌలు తన ఆత్మీయ కుమారుడైన తిమోతి, యవ్వనస్థుడైన దేవుని సేవకునికి ఇచ్చు సూచనలు గనుక, ఇవి కాపరి పత్రికలని మనమెరుగుదుము. సేవా అనుభవము కలిగిన దైవ సేవకులందరు తమ దగ్గర తర్ఫీదు పొందుచున్న యౌవనస్థులను కలిగియుంటారు మరియు యౌవనులైన దైవ సేవకులందరు తమను నడిపించే అనుభవము కలిగిన కాపరులను కలిగి ఉంటారు. వయస్సుతో సంబంధము లేకుండ, ప్రతీ దైవజనునికి సరిచేయడానికి, సహాయము చేయడానికి, ఒకరినొకరు ప్రోత్సహించడానికి, నమ్మకస్తుడైన సహకారి కావాలి. ముందు వరుసలోనున్న దేవుని పరిచారకులే మన శత్రువైన సాతాను యొక్క గురి, వాడు దేవుని కుమారుని శోధించటానికి వెనుదీయలేదు. మన ప్రభువుతో మనము పోల్చుకొనగలమా? వాడు మనలను కూడ విడచిపెట్టడు. కాపరిని కొడితే మందంతయు చెదరిపోవునని వాడు బాగుగా ఎరుగును (మత్తయి 26:31). కావున మనము దేవుని వాక్యమును బాగుగా ఎరిగినవారమై యేసువలె దుష్టుని సిగ్గుపరచాలి.

పౌలు కలిగిన లక్ష్యాలు: " అయ్యో సువార్త ప్రకటించకపోయిన నాకెంతో శ్రమ", "బ్రదుకుట క్రీస్తే చావైతే లాభము" మరియు " నా ముందున్న మహిమ యెదుట ఇప్పుడున్న శ్రమలు ఎన్నదగినవి కావు" మొదలైన మాటలను మనము వెంబడిస్తే మనము బాగుగా చేసినట్లే. ఆయన చివరి సాక్ష్యమైన, " మంచి పోరాటము పోరాడితిని, నా పరుగు కడ ముట్టించితిని, విశ్వాసము కాపాడుకొంటిని. ఇక మీదట నాకొరకు నీతి కిరీటముంచబడియున్నది" అనునది జీవిత పరుగు పందెములో కొనసాగుచున్న మనకు గొప్ప ప్రోత్సాహకరముగానున్నది. తిమోతి యొక్క జీవితము పొగడదగినది, మరియు ఈ పుస్తకములోని వాఖ్యాన కూర్పులలో అది బయలుపరచబడుతుంది.

పౌలు మరియు తిమోతి యొక్క జీవితాలను ఆదర్శముగా తీసుకొని పట్టుదలతో వెదకినవారమై, పౌలు తిమోతికి ఇచ్చుచున్న సూచనలను మన పరిచర్యలో జాగ్రత్తగా వెంబడించాలి. దేవుని వాక్యమును సరిగా వివరించుచుండగా, అబద్ధ బోధకుల విషయమై జాగ్రత్త వహించాలి మరియు వీటన్నిటికంటే పైగా విశ్వాస సంబంధమైన మంచిపోరాటము పోరాడాలి. అప్పుడు ఈ భూమి మీద మనము ఆశీర్వదించబడతాము. మన యాత్ర ముగింపులో మన ప్రభువు నుండి ఈ విధముగా అభినందించబడుదుము, " భళా నమ్మకమైన మంచి దాసుడా, నీవు ఈ కొంచెములో నమ్మకముగా ఉంటివి గనుక నిన్ను అనేకమైన వాటి మీద నియమించుదును, నీ యజమానుని సంతోషములో పాలుపొందుము". అది ఎంత ఆనందకరమైన దినమో కదా! మన కాపరత్వపు బాధ్యతలలో మనము నమ్మకముగా ఉంటే అది జరుగుతుంది.

పౌలు ద్వారా, పరిశుద్ధాత్మ ఈ పత్రికలను మనకిచ్చెను. ఈ పత్రికలను మన వ్యక్తిగత జీవితములోనికి అన్వయించుకోడానికి పాస్టర్ సివో గారి యొక్క వాఖ్యాన కూర్పులు ఎంతగానో సహాయము చేస్తాయి. ఈ సూత్రాలను మనము అధికముగా అవగాహన చేసికొనుటకు మరియు మన అనుదిన జీవితములో వాటిని అభ్యసించుటకు ఈ పుస్తకము సహాయపడాలని నా ప్రార్థన. ఈ పుస్తకము ద్వారా మనము ఒకరినొకరు కలుసుకొనుచున్నాము, మరియు దేవుడు అనుమతిస్తే ఒక దినమున ముఖాముఖిగా, ఇక్కడైనా లేక పరలోకంలో నైనా, మనము కలుసుకుంటాము.

మన జీవితములే పత్రికలుగా నుండును గాక. మారనాత !

క్రీస్తు కొరకై మీ పరిచారకుడు,
**సహోదరుడు. డేవిడ్ చిగురుపాటి**

# కృతజ్ఞతలు

నా ఈ ప్రయత్నము సఫలీకృతము అగుటకు దోహదపడిన కొంతమంది ప్రత్యేకమైన వ్యక్తులను అభినందించుటకు ఈ అవకాశమును తీసుకొనుచున్నాను. న్యూ దరహమ్ చాపెల్ మిషన్స్‌కమిటీవారు మరియు స్వచ్ఛందముగా సహాయము చేసేవారు ఈ పుస్తక ప్రచురణకు పూనుకొని భారతదేశములోను ఇతర దేశములోను తెలుగు మాట్లాడేవారికి దీనిని ప్రతిష్ఠించారు.

మా సంపాదకీయ బృందానికి శ్రీమతి లిల్లియన్ క్లార్క్ అధ్యక్షురాలు మరియు ప్రాముఖ్యముగా ఈ కార్యమంతటికీ ఆమె కారకురాలై ముందుకు నడిపించారు. లిల్లియన్ గారు నా వాఖ్యాన కూర్పులన్నింటిని ఒక పుస్తకముగా రూపొందించుటకు ప్రోత్సహించారు మరియు ఈ కార్యానికి చక్కటి ఆలోచనలు, సలహాలు అందించారు. మా సంపాదకీయ బృంధములో శ్రీమతి రూత్ బ్యాచ్‌లిన్ గారు, మరియు శ్రీమతి లిండా మరొట్టో గారు ఉన్నారు, వీరు విశ్రాంతి లేకుండ ఈ కార్యము కొరకు శ్రమపడ్డారు. వీరిరువురు కృపాసహితముగా చక్కని తలంపులను, సద్విమర్శలను అందించారు. ఈ కార్యమును సఫలీకృతము చేయుటకు వారు త్యాగపూరితముగా కేటాయించిన సమయము, సామర్థ్యము కొరకు వారిని హృదయపూర్వకముగా అభినందించుచున్నాను.

నన్ను నమ్మండి, ఇది ఎంతో భారముతో చేసిన ప్రయత్నము. సహోదరి ప్రఫుల్లా, సహోదరుడు సునీల్ రాబర్ట్ మితముగా పాలుపొందినప్పటికీ, వారి యొక్క తలంపులు, సలహాలు వెలకట్టలేనివి. ఈ ప్రయత్నము ప్రారంభించిన మొదటలో డెబ్ మరియు రేచల్ గ్రూమ్స్ కూడా వారి యొక్క సలహాలను అందజేసారు. డాన్ మెక్ కే తన అనుభవమును, సాహిత్య నైపుణ్యతను అందజేసి ఈ ప్రతిని పున:పరిశీలన చేసి సరిదిద్దుటకు సహకరించారు.

నా కార్యనిర్వాహాక సహాకారి, శ్రీమతి క్లాడియా పుసియా, ఒక యంత్రములా అనేక గంటలు ఈ పనికొరకై శ్రమపడ్డారు. క్లాడియా, అనేకమారులు ఈ ప్రతులను సరిదిద్దేవారు, బహుశా ఆమె మొదటి, రెండవ తిమోతి పత్రికల వ్యాఖ్యాన కూర్పులను రాత్రి నిద్రలో కూడా కలవరించే వారేమోనని నేను అనుకొనుచున్నాను. మీ సహనము మరియు పనియందు శ్రద్ధ కొరకై కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

అద్భుతమైన నా సతీమణి డెబ్బీ యొక్క ప్రేమ, సహకారమును గూర్చి ప్రస్తావించకుండా, వందనములు తెలుపకుండా "కృతజ్ఞతలు" పుటను వ్రాయలేను. నా జీవిత భాగస్వామిగా, నా జీవితానికి మరియు పరిచర్యకు దేవుడిచ్చు ఆశీర్వాదముగా ఆమె ఉన్నది, తన యొక్క ఆలోచనాపూరితమైన సలహాలు, ఈ ప్రతులను సిద్ధపరుచుటకు చేసిన సహాయము కొరకై మరొకసారి వందనములు తెలియజేయుచున్నాను.

ఈ పుస్తకము కవరుపేజిని రూపకల్పన చేసి, నన్ను ఎల్లప్పుడు ఆశ్చర్యపరుస్తున్న మా కుమార్తెనుబట్టి అదనముగా నేనెంతో ఆశీర్వదించబడ్డాను.

న్యూ దరహామ్ చాపెల్ సంఘ కుటుంబము, పెద్దలు, నా కొరకు, ఈ పుస్తక సంపాదకీయము పై ప్రభువు ఆశీర్వాదము కొరకు ప్రార్థించిన జతపనివారందరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను. ఈ కార్యమంతటిలో నన్ను ప్రోత్సాహించిన మీ అందరికీ వందనములు. 2009-2010 సంవత్సరములో మొదటి, రెండవ తిమోతి పత్రికలపై వచనం వెంబడి వచనం చేసిన ప్రసంగాలను, దైవవాక్యమును విశ్వాసముతో సంతోషముగా స్వీకరించిన వారందరికీ వందనములు తెలియజేయుచున్నాను.

అన్నిటికంటే పైగా, తన ప్రేమ ప్రవాహామును నాపై ప్రోక్షించి, ప్రతి శ్వాసలో తనకు సేవచేయుటకు నన్ను మలచిన యేసుక్రీస్తు ప్రభువునకు హృదయాంతరంగములో నుండి కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను. తన రాజ్యవ్యాప్తి కొరకు మరియు పరలోకపు తండ్రి మహిమార్థమై ఈ ప్రచురణ ఉపయోగపడాలని నేను యేసును ప్రార్థించుచున్నాను.

**పాస్టర్ రిచ్ సిహో**

# ఉపోద్ఘాతము

తన కుమారుడు, ప్రభువైన యేసు క్రీస్తు ద్వారా దేవుడు గొప్పశక్తి మరియు మహాత్యముచే తన్ను తాను ప్రత్యక్షపరుచుకొన్నాడు. మన జీవితాలలో, మన కుటుంబాలలో, మన సంఘములలో మరియు మన పరిచర్యలలో క్రీస్తు మహిమపర్చబడాలని దృష్టించుట కు **విశ్వాస సంబంధమైన మంచి పోరాటము పోరాడుము** మనకు సహకరిస్తుంది. దేశములు ఉవ్వెత్తున పైకిలేచుచున్న ఇటువంటి సమయములో ప్రపంచము ముక్కలుగా పేలిపోతున్నట్లు కనిపిస్తుంది. అయినప్పటికీ అన్నింటిమీద దేవుడు అధికారమును కలిగియున్నాడని మనమెరుగుదుము.

ఫిబ్రవరి, 2008 సం॥లో భారతదేశములోని కేరళ రాష్ట్రమును దర్శించి మూడువారములు పరిచర్య చేయుటకు అవకాశము నాకియ్యబడెను. ఆ సమయములో కేరళ బాప్టిస్టు బైబిలు కళాశాల మరియు కేరళ రాష్ట్రములో పలుచోట్ల పరిచర్యచేసాను. గ్రామీణ సంఘములలో ఏడింటిలోను, కళాశాల ప్రార్థనా కూడికలలో తొమ్మిదిసార్లు పరిచర్య చేశాను. చిన్న ప్రవక్తలు మరియు థెస్సలోనికులకు వ్రాసిన మొదటి ప్రతిక, రెండవ పత్రికల నుండి ఇరువది ఎనిమిది తరుగతులను భోదించాను. భారతదేశము లోని ప్రదేశాలు, పక్షులు, ధ్వనులు, సువాసనలు నన్నెంతగానో ప్రభావితము చేశాయి. అచ్చటనున్న కటిక బీదరికము మరియు భరించలేని వేడిమికి ఎంతగానో చలించిపోయాను.అన్నిటికంటే, గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు దేవునిని ఆరాధించుటకు సంఘములలోనికి వచ్చుట చూచి ఆనందముతో నిర్ఘాంతపోయాను. అనేకమంది పది కిలోమీటర్లు దూరం నుండి నడుచుకొని వచ్చారు. వారు బీదరికములో, ఏమీ కలిగిలేకున్నా, యేసును స్తుతించి, ఆరాధించు రీతి అద్భుతము మరియు అది ప్రజ్వలింపజేస్తుంది వారు యేసును వాక్యములో నుండి బలమైన రీతిలో వ్యక్తిగతముగా అనుభవించారు. సామాన్యమైన వారి ఆరాధనలలో దేవుని సన్నిధిని బలముగా అనుభవించాను. అది ఇంకనూ నా జీవితమును ప్రభావితము చేస్తునే ఉంది. వారింకనూ సంతోషముతో దేవుని వాక్యమును స్వీకరిస్తున్నారని భారతదేశము నుండి వినుచున్నాను.

ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో కూడా దేవుని వాక్యము సత్యమునకు పునాదివలె, స్తంబమువలె ఉంటూ మనలను ముందుకు నడుపుచున్నది. కాపరి పత్రికలైన, మొదటి, రెండవ తిమోతి పత్రికలు, తన యవ్వన శిష్యుడైన తిమోతికి అపోస్తలుడైన పౌలుచే వ్రాయబడ్డాయి. తన ఆత్మలో అగ్ని మండుచుండగా తన యొక్క సేవా అనుభవము లోనుండి, జీవిత-పరివర్తనా బైబిలు సత్యములను, ఆయనతో పంచుకొనెను. తన ముందున్న అగ్నివంటి ఆత్మీయపోరాటములు తాను ఎదుర్కొనునట్లు అతనికి తర్ఫీదునిచ్చెను. ఈ వ్రాతల ద్వారా అతనిపై తనకు ఎంతలోతైన ప్రేమ ఉందో స్పష్టముగా బయలుపరచుచున్నాడు. తిమోతికి వ్రాయబడిన ప్రకారము పరిచర్యలో కష్టతరమైన పరిస్థితులు గుండా వెళుతున్నప్పుడు, సంఘనాయకులను వృద్ధి చేయుటకు ఈ రెండు పత్రికలు మనకు సూచనలిస్తాయి. విశ్వాసము నిమిత్తము మంచిపోరాటము పోరాడుటకు, పరిస్థితులు, ప్రజలు మనకు సవాలు చేస్తారు. కావున ఈ తరమువారు ఈ రెండు చిన్న పత్రికలనుండి చాలినంత పరిజ్ఞానము, నడిపింపు ఏరుకొనవచ్చును. సరియైన సిద్ధాంతములను కలిగి, క్రీస్తు శరీరములో ఆత్మీయమైన నియమములను అభివృద్ధి చేయగలిగిన సంఘ నాయకులను కట్టుటకు గొప్ప సంపదను ఈ పత్రికలు ఇస్తున్నాయి. ఇతరుల జీవితములలో అమూల్యమైన తన సందేశమును నిక్షిప్తము చేయుట విశిష్టమైనది. ఈ విషయంలో పౌలు మనకు మాదిరిగా ఉన్నారు. అతని సేవా, పరిచర్య మనకు అవసానమందు విడచివెళ్లిన సొత్తుగా ఉన్నది. ఆయన మాటలు ఇంకనూ జీవితాలను పరివర్తన చెందిస్తున్నాయి. ఈ వాఖ్యాన కూర్పులు, ఆత్మీయ సత్యాలు వాటి ఉద్దేశ్యమునకు ఆవలగా అనేకమంది ప్రయోజనకరముగా ఉండాలని ఆశిస్తున్నాను మరియు ప్రార్థిస్తున్నాను.

ఈ వాఖ్యాన కూర్పులను గూర్చి ఒకమాట, వాటిని వాడే విధానము, నా ప్రసంగ శైలి చాలా ప్రయోజనకరముగా ఉండవచ్చు. చాలామట్టుకు, వచనం వెంబడి వచనంగా నేను సందేశము ఇచ్చునప్పుడు, నేను ఒక లేఖన భాగమును ఒక సమయానికి తీసుకున్నాను. అదే లేఖన భాగము నుండి ప్రాముఖ్యమైన తలంపు లేదా "ముఖ్య అంశము" ను ఎత్తిచూపాను. ఆ తరువాత వాఖ్యాన కూర్పులో ఉండే విషయాలను "ముఖ్య అంశము"నకు కలుపుతూవచ్చాను. ఈ "ముఖ్య అంశము" తో మీరు ఏకీభవించవచ్చు, లేకపోవచ్చు, అయితే ఈ ముఖ్య అంశము ఇతరులను పరిగణించుటకు, ప్రేరేపించుటకు మీరు ఉపయోగించ వచ్చును. ఈ ముఖ్య అంశము ఈ వాఖ్యాన కూర్పులకు ఉపోద్ఘాతముగా కనిపిస్తుంది. ఇందులో పొందుపరచిన వాఖ్యాన కూర్పులు, ప్రసంగాలు విశేషముగా అధ్యయనం, పరిశోధన చేయుట ద్వారా వచ్చినవే. నాకు ఇష్టమైన రచయిత వారెన్ వైర్స్‌బె, ఆయనే నాకు ప్రేరణ, లోతైన దృష్టిని కలిగించారు. నా సిద్ధపాటుకు, అధ్యయణానికి ఆయన యొక్క వాఖ్యానాలు,

కూర్పులు ఎంతగానో ఉపయోగపడ్డాయి. ఆయన రచనలను నేను యధాతథముగా అచ్చుదింపలేదు గాని, ప్రాముఖ్యమైన సత్యములను వాఖ్యానకూర్పుల ద్వారా వివరించు ఆయన శైలిని అనుకరించాను.

ప్రతి అంశానికి చివరన ఉన్న "అనుదిన జీవితానికి అన్వయింపు", నేటి ఆధునిక పాఠకులు (విశ్వాసులు) తమకు అన్వయించుకొనుటుకు ఇవ్వబడిన భాగము. లేఖన భాగములను జీవితములకు అన్వయంచుకొనుట ఒక్కొక్క సాంస్కృతిక పద్ధతిలో ఒక్కొక్క విధముగా ఉంటుంది. నేను భారతదేశములో భోదించుటకు, ప్రసంగించుటకు సందేశములను సిద్ధపరుస్తున్నప్పుడు, అన్వయింపు చేసుకొనుటకు చెప్పిన విషయాలు చాలామట్టుకు అసందర్భంగా ఉన్నట్లు గ్రహించాను.నేను నివశిస్తున్న పాశ్చాత్య దేశాల సంస్కృతికి ఆవల వేరొక సంస్కృతి కలిగిన వారికి వాక్యపు అన్వయింపు సిద్ధపాటు చేయడము నాకున్న పెద్ద సవాలు. వాక్యము నుండి సత్యాలను అన్వయించుకొనుటకు ప్రతీ సంస్కృతిలో వారియొక్క సొంతపద్ధతులు, విధానాలు ఉంటాయి గనుక, నా యొక్క సొంత ఉపమానాలు, దృష్టాంతములు నేను చేర్చలేదు. గమనించండి, ఒక వాక్యభాగానికి సరియైనది ఒకేఒక్క తాత్పర్యము ఉంటుంది, గాని ఆ వాక్యపు అన్వయింపు అనేక విధములుగా ఉంటుంది.

విశ్వాససంబంధమైన మంచి పోరాటము మీరు పోరాడుచుండగా, ఈ వాఖ్యాన కూర్పుల నుండి, సత్యాల నుండి ప్రయోజనము పొందుతారని నిరీక్షిస్తున్నాను. విశ్వాసముతో సమర్పించిన మన ప్రయత్నములను అంగీకరించి, మన ఆలోచనలకు మించి దానిని వృద్ధి చేయగల గొప్ప దేవునిని మనము సేవిస్తున్నాము (ఎఫెసీ. 3: 20-21). యేసుతో గల ఈ నడకలో ఎదుగుతూ ఉండగా దేవుని యొద్ద నుండి గొప్ప సంగతులను ఆశించండి. ఎంత ఆశ్చర్యకరమైన దేవునిని మనము సేవిస్తున్నాము ! ఆయన పరిశుద్ధ నామము మహిమ పర్చబడి స్తుతించబడునట్లు దేవుని చిత్తము జరుగును గాక!

**పాస్టర్ రిచ్ సివో**

# దైవ చిత్తము చేయుటకు ఇష్టపడే సేవకుడు

**ఉపోద్ఘాతము :** క్రీస్తు చిత్తమునకు మన యొక్క హక్కులను ఇష్టపూర్వకముగా అప్పగించుకొనుటను గూర్చి ఈ లేఖన భాగములో మనము చూడవచ్చును. మన క్రైస్తవ నడకలో ఏ స్థాయిలో మనము పరిపక్వత చెందామో అది నిర్ధారిస్తుంది.

1 తిమోతి పత్రికకు ఉపోద్ఘాతము

అపో.కా. 16:1-5

> [1]పౌలు దెర్బేకును లుస్త్రకును వచ్చెను. అక్కడ తిమోతి అను ఒక శిష్యుడుండెను. అతడు విశ్వసించిన యొక యూదురాలి
> కుమారుడు, అతని తండ్రి గ్రీసు దేశస్థుడు. [2]అతడు లుస్త్రలోను ఈకొనియలోను ఉన్న సహోదరుల వలన మంచిపేరు
> పొందినవాడు. [3]అతడుతనతో కూడ బయలుదేరి రావలెనని పౌలు కోరి, అతని తండ్రి గ్రీసుదేశస్థుడని ఆ ప్రదేశములోని
> యూదులకందరికి తెలియును గనుక వారిని బట్టి అతని తీసుకొని సున్నతి చేయించెను. [4]వారు ఆయా పట్టణముల
> ద్వారా వెళ్లుచు, యెరూషలేములో నున్న అపోస్తలులును పెద్దలును నిర్ణయించిన విధులను గైకొనుటకు వాటినివారికి
> అప్పగించిరి. [5]గనుక సంఘములు విశ్వాసమందు స్థిరపడి, అనుదినము లెక్కకు విస్తరించుచుండెను.

1 తిమోతి. 1:1-5

> [1]మన రక్షకుడైన దేవునియొక్కయు మన నిరీక్షణయైన క్రీస్తుయేసు యొక్కయు ఆజ్ఞప్రకారము క్రీస్తు యేసు యొక్క
> అపోస్తలుడైన పౌలు, [2]విశ్వాసమునుబట్టి నా నిజమైన కుమారుడగు తిమోతికి శుభమని చెప్పి వ్రాయునది. తండ్రియైన
> దేవునినుండియు మన ప్రభువైన క్రీస్తుయేసు నుండియు కృపయు కనికరమును సమాధానమును నీకు కలుగును
> గాక. [3]నేను మాసిదోనియకు వెళ్ళుచుండగా సత్యమునకు భిన్నమైన బోధచేయ వద్దనియు, కల్పనా కథలును మితము
> లేని వంశావళులును, విశ్వాససంబంధమైన దేవుని యేర్పాటుతో కాక [4]వివాదములతోనే సంబంధము కలిగియున్నవి
> గనుక, వాటిని లక్ష్యపెట్టవద్దనియు, కొందరికి ఆజ్ఞాపించుటకు నీవు ఎఫెసులో నిలచియుండవలెనని నిన్ను హెచ్చరించిన
> ప్రకారము ఇప్పుడును హెచ్చరించుచున్నాను. [5]ఉపదేశసారమేదనగా, పవిత్ర హృదయము నుండియు, మంచి మనస్సాక్షి
> నుండియు, నిష్కపటమైన విశ్వాసము నుండియు కలుగు ప్రేమయే.

1. తిమోతి యొక్క వ్యక్తిగత వృత్తాంతము, అపో.కా. 16: 1-5
   - ఎ. తాను యేసు క్రీస్తునందు ఒక *విశ్వాసి,* 1 వ.
   - బి. *పరస్పర భేదము* కలిగిన గృహములో ఆయన పెరిగెను, 1 వ.
   - సి. ఆయన *మంచి పేరు* కలిగిన యవ్వనస్థుడు, 2 వ.
   - డి. తన *సొంత హక్కులను* అప్పగించుటకు ఇష్టపడ్డాడు, 3 వ.
2. మర్యాదపూర్వక శుభాకాంక్షలు, 1 తిమోతి. 1:1-2
   - ఎ. *గ్రంథకర్త,* 1 వ.
   - బి. *శుభాకాంక్షలు తెలుపువాడు*, 2 వ.
3. అబద్ధ భోదకులు గూర్చిన హెచ్చరికలు, 3 - 5 వ.
   ఎఫెసులో నిలచియుండుటకు *సవాలు*, 3 -4 వ.
   - ఎ. మనందరికీ ఉన్న *సవాలు*, 3 వ.
   - బి. ప్రేమకు మూడు మూలాధారములు, 5 వ.
     - i. *పవిత్ర హృదయం*
     - ii. *మంచి మనస్సాక్షి*
     - iii. *నిష్కపటమైన విశ్వాసము*

**అనుదిన జీవితానికి అన్వయింపు :**
తిమోతి పట్ల తన హృదయములో పౌలు కలిగియున్న నిజమైన, యథార్థమైన ప్రేమను మనము చూడవచ్చు. తన సొంత హక్కులను గూర్చి పోరాడకుండ, తన హక్కులను అప్పగించుటకు ఇష్టపడుటను తిమోతిలో మనము చూడవచ్చును. దేవుని మహిమ, ఘనత కొరకు మనము వేటిని అప్పగించుకొనగలము ?

# ధర్మశాస్త్రము యొక్క ఉద్దేశ్యము

**ఉపోద్ఘాతము :** క్రీస్తులో ఉన్న మనమందరము ధర్మశాస్త్రమునకు మరియు కృపకు మధ్యగల సమతుల్యతను కచ్చితముగా అవగాహన చేసుకోవాలని ఈ లేఖన భాగములో చూడవచ్చును.

1 తిమోతి. 1: 6-11

[6]కొందరు వీటిని మానుకొని తొలగిపోయి, తాము చెప్పువాటినైనను, నిశ్చయమైనట్టు రూఢిగా పలుకువాటినైనను గ్రహింపక పోయినను [7]ధర్మశాస్త్రోపదేశకులై యుండగోరి నిష్ప్రయోజనమైన ముచ్చటలకు తిరిగిరి. [8]అయినను శ్రీమంతుడగు దేవుడు నాకు అప్పగించిన ఆయన మహిమ గల సువార్త ప్రకారము, ధర్మశాస్త్రము ధర్మవిరోధులకును అవిధేయులకును భక్తి హీనులకును పాపిష్ఠులకును అపవిత్రులకును మతదూషకులకును పితృహంతకులకును మాతృహంతకులకును నరహంతకులకును వ్యభిచారులకును పురుష సంయోగులకును మనుష్యచోరులకును అబద్ధికులకును అప్రమాణికులకును, హితబోధకు విరోధియైనవాడు మరిఎవడైనను ఉండినయెడల, అట్టివానికిని నియమింపబడెను గాని,నీతిమంతునికి నియమింపబడలేదని యెవడైనను ఎరిగి, ధర్మానుకూలముగా దానిని ఉపయోగించినయెడల ధర్మశాస్త్రము మేలైనదని మన మెరుగుదుము.

1. అబద్ధబోధకుల యొక్క *గుణములు*, 6-7 వ.
   - ఎ. అబద్ధ బోధకులు *తొలగిపోవుదురు,* 6 వ.
   - బి. అబద్ధ బోధకుల యొక్క *ఉద్దేశ్యములు,* 7 వ.
   - సి. అబద్ధ బోధకుల యొక్క *ప్రభావము,* 7 వ.
2. ధర్మశాస్త్రము యొక్క *ఉపయోగము*, 8 - 10 వ.
   - ఎ. ధర్మశాస్త్రము యొక్క *అవధులు*, 8-9 వ.
   - బి. ధర్మశాస్త్రము యొక్క *ప్రత్యక్షత*, 9-10 వ.
3. సువార్తలో కనుగొనబడిన దేవుని *మహిమ*, 11 వ.

**అనుదిన జీవితానికి అన్వయింపు :**

జ్ఞాపకముంచుకొనండి, దేవుని కృప మాత్రమే మన హృదయములను మార్చగలదు. “దేవుని అనుగ్రహము మారుమనస్సు పొందుటకు నిన్నుప్రేరేపించుచున్నది” (రోమా 2:4) అని లేఖనము తెలుపుతుంది. సంపద, స్థానములు వంటి బాహ్యమైన సంగతులయందు లోకము శ్రద్ధ కలిగిస్తుంది, వాటిని ఈలోకమహిమ, కీర్తితో సమతుల్యము చేస్తుంది, మరియు వాటికొరకు ఆశతో వెదకుతుంది. అయితే మనము క్రైస్తవులుగా ప్రత్యేకమైన విలువలను కలిగియున్నాము. దేవుని యొక్క మహోన్నత్వంలోనే విశ్వాసియొక్క నిజమైన గొప్పతనము కనుగొనబడుచున్నది. ఆయన క్రియల ద్వారా ఆయన స్వభావము బయలుపర్చబడుట గుర్తించదగినది మరియు ఆయనను మనము స్తుతించుచుండగా అది తిరిగి ఆయనను ప్రతిఫలింప జేయుచున్నది. ఈ “మహిమ గల సువార్త” ఇవ్వబడినట్లుగా, మనమందరము విశ్వాస సంబంధమైన మంచిపోరాటము పోరాడుచున్న ప్రకారము మనకు అది ఇవ్వబడినది. “శ్రీమంతుడగు దేవుని మహిమ గల సువార్తను” మనము కచ్చితముగా ఎట్లు అవగాహన చేసుకొనుచున్నాము ?

# క్రీస్తు ద్వారా మాత్రమే

**ఉపోద్ఘాతము :** ఒక జీవితమును క్రీస్తు మాత్రమే మార్పుచెందించి, తన మహిమ మరియు ఘనత కొరకు వాడుకుంటాడని ఈ లేఖన భాగములో మనము చూడవచ్చును.

1 తిమోతి 1 : 12-17

> 12పూర్వము దూషకుడను హింసకుడను హానికరుడనైన నన్ను, తన పరిచర్యకు నియమించి నమ్మకమైన వానిగా ఎంచినందుకు, నన్ను బలపరచిన మన ప్రభువైన క్రీస్తుయేసుకు కృతజ్ఞుడనై యున్నాను. తెలియక అవిశ్వాసము వలన చేసితిని గనుక కనికరింపబడితిని. 14మరియు మన ప్రభువు యొక్క కృపయు, క్రీస్తు యేసునందున్న విశ్వాసమును,ప్రేమయు, అత్యధికముగా విస్తరించెను. 15పాపులను రక్షించుటకు క్రీస్తు యేసు లోకమునకు వచ్చెనను వాక్యము నమ్మతగినదియు పూర్ణాంగీకారమునకు యోగ్యమైనదియునై యున్నది. అట్టివారిలో నేను ప్రధానుడను.
> 16అయినను నిత్యజీవము నిమిత్తము తనను విశ్వసింప బోవువారికి నేను మాదిరిగా ఉండులాగున యేసుక్రీస్తు తన పూర్ణమైన దీర్ఘశాంతమును ఆ ప్రధాన పాపినైన నాయందు కనుపరచునట్లు నేను కనికరింపబడితిని. 17సకల యుగములలో రాజైయుండి, అక్షయుడును అదృశ్యుడునగు అద్వితీయ దేవునికి ఘనతయు మహిమయు యుగయుగములు కలుగును గాక. ఆమెన్.

1. "నేను ఏమైయున్నానో" అనుదానిని గూర్చి పౌలు మాట్లాడుచున్నాడు, 12 వ.
2. "నేను ఏమైయుండేవాడినో" అను దానిని గూర్చి పౌలు మాట్లాడుచున్నాడు 13 వ.

   ఆయనమూడు విధములుగా ఉండెడివాడు :

   i. *ఒక దూషకుడు*
   ii. *ఒక హింసకుడు*
   iii. *ఒక హానికరుడు*

3. "మార్పు ఏవిధముగా కలిగినదో" పౌలు వివరించుచున్నాడు, 13 - 14 వ.

   నాలుగు విషయాలు ఇందులో ఉన్నాయి అవి :

   i. *కనికరము, 13 వ.*
   ii. *కృప, 14 వ.*
   iii. *విశ్వాసము, 14 వ.*
   iv. *ప్రేమ, 14 వ.*

4. "నేను ఇప్పుడు ఏమైయున్నానో" అనుదానిని గూర్చి పౌలు మాటలాడుచున్నాడు, 15-17 వ.

   ఎ. పౌలు సువార్తను ప్రకటించుచున్నాడు, 15 వ.
   బి. "దేవుని కృపకు *మాదిరిగా*" పౌలు పనిచేయుచున్నాడు, 16 వ.
   సి. అద్వితీయుడైన తన దేవునిని పౌలు స్తుతిస్తున్నాడు, 17 వ.

**అనుదిన జీవితానికి అన్వయింపు :**

దేవుని శక్తి ద్వారా క్రీస్తులో ఒక జీవితము మార్పు చెందుననుటకు పౌలు ఒక ఉదాహరణగా ఉన్నాడు. ఏ జీవితమూ నిరుపయోగమైనది కాదని మనము గ్రహించుచున్నాము. ఒకసారి ఈ మార్పును అనుభవించిన తరువాత స్తుతి, ఆరాధన మన పాటకు ప్రాముఖ్యమైన అంశమౌతుంది. క్రీస్తు నెరవేర్చిన గొప్ప విషయములకై గళమెత్తి ఆయనను స్తుతించుదము. యేసుక్రీస్తు నీకు చేసిన గొప్ప కార్యాలను నీచుట్టూఉండే ప్రపంచానికి చాటిచెప్పుటకు అవకాశాలు కొరకు చూస్తున్నావా ?

# విపత్తులు చుట్టుముట్టినప్పుడు

**ఉపోద్ఘాతము :** అల్ప విశ్వాసమును నిరోధించగల వనరులను గూర్చి ఈ లేఖన భాగములో పౌలు మనకు తెలియజేయుచున్నాడు.

1 తిమోతి. 1 : 18 - 2:3

> 18నా కుమారుడువైన తిమోతీ, నీవు విశ్వాసమును మంచి మనస్సాక్షియు కలిగినవాడవై, నిన్ను గూర్చి ముందుగా
> చెప్పబడిన ప్రచవనముల చొప్పున ఈ మంచి పోరాటము పోరాడవలెనని వాటినిబట్టి యీ ఆజ్ఞను నీకు అప్పగించు
> చున్నాను. 19అట్టి మనస్సాక్షిని కొందరు త్రోసివేసి, విశ్వాసవిషయమై ఓడబద్దలైపోయినవారివలె చెడియున్నారు.
> 20వారిలో హుమెనైయును అలెక్సంద్రును ఉన్నారు; వీరు దూషింపకుండ శిక్షింపబడుటకై వీరిని సాతానునకు
> అప్పగించితిని. 1మనము సంపూర్ణ భక్తియు మాన్యతయు కలిగి, నెమ్మదిగాను సుఖముగాను బ్రదుకు నిమిత్తము,
> అన్నిటికంటె ముఖ్యముగా మనుష్యలందరి కొరకును 2రాజుల కొరకను అధికారులందరికొరకును విజ్ఞాపనములును
> ప్రార్థనలును యాచనలును కృతజ్ఞతాస్తుతులును చేయవలెనని హెచ్చరించుచున్నాను. 3ఇది మంచిదియు మన రక్షకుడగు
> దేవుని దృష్టికి అనుకూలమైనదియునైయున్నది.

1. మన <u>*విశ్వాసమును*</u> కాపాడుకొనుటకు కొన్ని <u>*విధులు*</u>, 18 - 19 వ.
   మనము చేయవలసిన మూడు విషయాలు :
   - i. <u>*మంచి పోరాటము పోరాడుట*</u>, 18 వ.
   - ii. <u>*విశ్వాసమును కాపాడుకొనుట*</u>, 19 వ.
   - iii. <u>*మంచి మనస్సాక్షిని కలిగియుండుట*</u>, 19 వ.

2. ఈ <u>*సూచనలను*</u> త్రోసిపుచ్చుటవలన కలుగు <u>*బాధలు*</u>, 19 - 20 వ.

3. మనము నిర్లక్ష్యము చేస్తున్న మిక్కిలి <u>*బలముగల*</u> ఆయుధము, 2 : 1-3
   ఎ. ప్రార్థన యొక్క ఉద్దేశ్యములు, 1 వ.
   ఐదు విషయాలు :
   - i. <u>*ప్రార్థన యొక్క ప్రాధాన్యత*</u>
   - ii. <u>*విన్నపములు*</u>
   - iii. <u>*ప్రార్థనలు*</u>
   - iv. <u>*విజ్ఞాపనలు*</u>
   - v. <u>*కృతజ్ఞతలు*</u>

   బి. ప్రార్థన యొక్క <u>*లక్ష్యాలు*</u>, 1 -2 వ.
   సి. ఈ రకమైన ప్రార్థన యొక్క <u>*ఫలితాలు*</u>, 3 వ.

**అనుదిన జీవితానికి అన్వయింపు :**
ఈ విశ్వమంతటిలో విశ్వాసము కొరకు పోరాడుట అత్యున్నతమైన పోరాటముగా ఈ లేఖన భాగములో చూడవచ్చును. ప్రతి క్రైస్తవుడు తప్పనిసరిగా క్రీస్తును సరియైన రీతిలో అవగాహన చేసుకొని, ఆ అవగాహనకు తగినట్లు స్పందించాలి. మన విశ్వాసము మంచికార్యాలు చేయుటకు నడిపించాలి, కేవలము కొన్ని మంచిమాటలు చెప్పుటమాత్రమే కాదు. ఆత్మీయపోరాటములో ప్రార్థన యొక్క విలువను ఎన్నడు మరచిపోకూడదు. విశ్వాస విషయమై ఓడబద్దలైపోయిన వారిలో లోపములను గ్రహించుటను బట్టి, మన యొక్క ఆసక్తి మరియు భక్తి ప్రేరేపించబడాలి అందునుబట్టి ఇతరులు మనలో యేసును చూచెదరు. కష్టములు, శోధనలు మనలో మంచిగుణమును వృద్ధిచేస్తాయి మరియు శ్రేష్ఠమైన మన నిరీక్షణను లోతుకు తీసుకువెళతాయి. విపత్తులు చుట్టుముట్టినప్పుడు దేవుడు నీ హృదయాన్ని, జీవితాన్ని ఎట్లు సిద్ధం చేస్తున్నాడు ? మనపైకి పెను తుఫానులు వస్తాయని నిశ్చయముగా మనమెరుగుదుము !

# కోరబడుచున్న దేవుని అభీష్టములు

**ఉపోద్ఘాతము :** ఆయనను గూర్చి సాక్ష్యమిచ్చుటకు మనకు ఇవ్వబడిన ప్రతి అవకాశమును సద్వినియోగము చేయుటలో దేవుడు ఆనందిస్తున్నాడని ఈ లేఖన భాగములో చూడవచ్చును.

1 తిమోతి. 2 : 3-8

> [3]ఇది మంచిదియు మన రక్షకుడగు దేవుని దృష్టికి అనుకూలమైనదియునైయున్నది. [4]ఆయన, మనుష్యులందరు రక్షణ
> పొంది సత్యమును గూర్చిన అనుభవజ్ఞానముగలవారై యుండవలెనని యిచ్ఛయించు చున్నాడు. [5]దేవుడొక్కడే,
> దేవునికిని నరులకును మధ్యవర్తియు ఒక్కడే; ఆయన క్రీస్తుయేసను నరుడు. [6]ఈయన అందరికొరకు విమోచన
> క్రయధనముగా తన్ను తానే సమర్పించుకొనెను. దీనినిగూర్చిన సాక్ష్యము యుక్త కాలములయందు ఇయ్యబడును. [7]ఈ
> సాక్ష్యమిచ్చుటకై నేను ప్రకటించువాడను గాను, అపోస్తలుడనుగాను, విశ్వాస సత్యముల విషయములో అన్యజనులకు
> బోధకుడను గాను నియమింపబడితిని. నేను సత్యమే చెప్పుచున్నాను, అబద్ధమాడుట లేదు. [8]కావున ప్రతి స్థలమందును
> పురుషులు కోపమును సంశయమును లేనివారై, పవిత్రమైన చేతులెత్తి ప్రార్థన చేయవలెనని కోరుచున్నాను.

1. దేవుని *ఆనందము*, 3 వ.

2. దేవుని *అభీష్టములు*, 4-7 వ.
    - ఎ. మనుష్యులందరు *రక్షణ పొందుట*, 4 వ.
    - బి. దేవుడు చేసిన *యేర్పాటు*, 5-6 వ.
        - i. ఆయన ఒక *మధ్యవర్తిని* అనుగ్రహించెను, 5 వ.
        - ii. క్రీస్తు మన కొరకు *క్రయధనముగా* అర్పించబడెను, 6 వ.
    - సి. పౌలు యొక్క *నియామకము*, 7 వ.

3. పౌలు యొక్క *అభీష్టము*, 8 వ.
    - ఎ. ప్రార్థన చేయు *పద్ధతి*, 8 వ.
    - బి. ప్రార్థనలో హృదయ *వైఖరి*, 8 వ.

**అనుదిన జీవితానికి అన్వయింపు :**

రక్షించబడిన వారు సత్యము యొక్క పరిజ్ఞానములోనికి తీసుకురాబడుదురు, ఏలయనగా పాపులను రక్షించుటకు దేవుడు నియమించిన పద్ధతి ఇదియే. క్రీస్తులో కనుగొనబడిన సత్యమునకు మన హృదయములను అప్పగించుకునేంతవరకు సత్యము చేత మనము నడిపించబడలేము. భూదిగంతపు దర్శనము కలిగి, దేవుని మహిమ, ఘనత కొరకు మన చుట్టూ ఉన్న వారికి సువార్త అందించుటకు మనము జ్ఞాపకముంచుకుందుము. స్థానికముగాను, భూదిగంతముల వరకు యేసుకు సాక్షులుగా నుండుటకు పరిశుద్ధాత్మ మనకు శక్తినిచ్చును (అపో.కా. 1:8). యేసుక్రీస్తును గూర్చి సాక్ష్యమిచ్చుటలో నీకున్న వనరులను ఎట్లు వినియోగించుచున్నావు ?

# అణుకువగల స్త్రీ యొక్క సౌందర్యము

**ఉపోద్ఘాతము :** క్రీస్తు శరీరములో మనందరికొరకు, ఒక ప్రత్యేకమైన స్థానమును దేవుడు కలిగియుండుటను గూర్చి ఈ లేఖన భాగములో చూడవచ్చును.

1 తిమోతి. 2 : 9-15

> [9]మరియు స్త్రీలును అణుకువయు స్వస్థబుద్ధియు గలవారైయుండి, తగుమాత్రపు వస్త్రముల చేతనే గాని జడలతోనైనను
> బంగారముతోనైనను ముత్యములతోనైనను మిగుల వెలగల వస్త్రములతోనైనను అలంకరించుకొనక, [10]దైవ
> భక్తిగలవారమని చెప్పుకొను స్త్రీలకు తగినట్టుగా సత్క్రియలచేత తమ్మునుతాము అలంకరించు కొనవలెను. [11]స్త్రీలు
> మౌనముగా ఉండి, సంపూర్ణ విధేయతతో నేర్చుకొనవలెను. [12]స్త్రీ మౌనముగా ఉండవలసినదే గాని, ఉపదేశించుటకైనను,
> పురుషుని మీద అధికారము చేయుటకైనను ఆమెకు సెలవియ్యను. [13]మొదట ఆదామును తరువాత హవ్వయును
> నిర్మింపబడిరి కారా? [14]"మరియు ఆదాము మోసపరచబడలేదు గాని, స్త్రీ మోసపరచబడి అపరాధములో పడెను.
> [15]అయినను వారు స్వస్థబుద్ధి కలిగి, విశ్వాసప్రేమ పరిశుద్ధతలయందు నిలుకడగా ఉండినయెడల శిశుప్రసూతి ద్వారా
> ఆమె రక్షింపబడును.

1. ఆరాధనలో పాలుపొందు స్త్రీ యొక్క _అలంకరణ_, 9-10 వ.
   - ఎ. స్త్రీల యొక్క బాహ్య _రూపము_, 9 వ.
   - బి. స్త్రీల యొక్క _ఆలోచనా విధానము_, 10 వ.
   - సి. స్త్రీల యొక్క _సాక్ష్యము_, 10 వ.
2. పురుషునికి స్త్రీ _విధేయత_ చూపు నియమము, 11 - 15 వ.
   - ఎ. స్త్రీ యొక్క _పాత్ర_, 11 - 12 వ.
   - బి. స్త్రీ _నిర్మించబడిన_ విధము, 13-14 వ.
   - సి. స్త్రీ యొక్క _తోడ్పాటు_, 15 వ.

**అనుదిన జీవితానికి అన్వయింపు:**

తమ తమ కర్తవ్యములను నిర్వర్తించే పరిశుద్ధుల (స్త్రీలు మరియు పురుషులు) అవసరత ఎంతో ఉన్నది. క్రైస్తవత్వమును కళంకపరచే లేదా అవమానించే దృష్టితో అవకాశము కోసము చూస్తున్న ఈ లోకములో కేవలము దైవికమైన జీవితము జీవించుట ద్వారా మాత్రమే మన సమాజములో ఒక ముద్రను వేయగలము. స్త్రీ, పురుషులిరువురు బైబిలానుసారమైన కర్తవ్యములను నెరవేరుస్తూ, ఇంటిలో, సంఘములో వారి బాధ్యతలను గుర్తించాలి. మనము పరస్పర ప్రేమ, గౌరవముతో కలసి పనిచేసినట్లయితే, క్రీస్తునకునిజమైన పరిచారకులముగా ఉండగలుగుతాము. యేసుక్రీస్తునకు విధేయత చూపుటలోను మరియు ఒకరినొకరు విధేయత చూపుటలోను మీరేవిధముగా ఉన్నారు ?

# మనుష్యుని యొక్క కొలత

**ఉపోద్ఘాతము :** క్రీస్తు యొక్క స్వరూపము ప్రతిబింబించు లాగున దేవుడు మనలను ఆత్మీయ ఎదుగుదల మరియు పరిపక్వత చెందుటకు పిలచుచున్నట్లు ఈ లేఖన భాగములో చూడవచ్చును.

1. తిమోతి. 3 : 1-7

> [1]ఎవడైనను అధ్యక్షపదవిని ఆశించినయెడల అట్టివాడు దొడ్డపనిని అపేక్షించుచున్నాడను మాట నమ్మదగినది. [2-3]అధ్యక్షుడగువాడు నిందారహితుడును, ఏకపత్నీ పురుషుడును, మితానుభవుడును, స్వస్థబుద్ధిగలవాడును, మర్యాదస్థుడును, అతిథి ప్రియుడును, బోధింప తగినవాడునై యుండి, మద్యపానియు, కొట్టువాడును కాక, సాత్వీకుడును, జగడమాడనివాడును, ధనాపేక్షలేనివాడునై, [4]సంపూర్ణ మాన్యత కలిగి తన పిల్లలను స్వాధీనపరచుకొనుచు, తన యింటివారిని బాగుగా ఏలువాడునై యుండవలెను. [5]ఎవడైనను తన యింటివారిని ఏలనేరక పోయినయెడల అతడు దేవుని సంఘమును ఏలాగు పాలించును? [6]అతడు గర్వాంధుడై అపవాదికి కలిగిన శిక్షావిధికి లోబడకుండునట్లు క్రొత్తగా చేరినవాడై యుండకూడదు. [7]మరియు అతడు నిందపాలై అపవాది ఉరిలో పడిపోకుండునట్లు సంఘమునకు వెలుపటివారిచేత మంచి సాక్ష్యము పొందినవాడై యుండవలెను.

1. సంఘమును నడిపించుటకు <u>పిలుపు</u>, 1 వ.
2. సంఘపెద్దలు ఈ క్రింది వాటిలో అర్హత పొందాలని <u>మనవి</u>, 2-3 వ.
   - ఎ. <u>*పరిశుద్ధత విషయములో*</u>
   - బి. <u>*వివాహ విషయములో*</u>
   - సి. <u>*మితానుభవ విషయములో*</u>
   - డి. <u>*ఇంద్రియ నిగ్రహ విషయములో*</u>
   - ఇ. <u>*మర్యాదనిచ్చు విషయములో*</u>
   - ఎఫ్. <u>*ఆతిధ్యమిచ్చు విషయములో*</u>
   - జి. <u>*బోధించు విషయములో*</u>
   - హెచ్. <u>*మధ్యపాన విషయములో*</u>
   - ఐ. <u>*అహింస విషయములో*</u>
   - జె. <u>*సమాధాన విషయములో*</u>
   - కె. <u>*ధనాపేక్ష విషయములో*</u>
3. కుటుంబము యొక్క <u>నాయకత్వము</u>, 4-5 వ.
4. <u>అనుభవము</u> కలిగిన నాయకుడు, 6-7 వ.
   - ఎ. <u>*గర్వాంథకారము*</u> వలన ముప్పు, 6 వ.
   - బి. <u>*మంచి సాక్ష్యము*</u> యొక్క ప్రాముఖ్యత 7 వ.

**అనుదిన జీవితానికి అన్వయింపు:**

ప్రపథమముగా దేవుడు గొప్ప దర్శనము కలిగిన లేదా ఉజ్జీవము కలిగిన లేదా వాక్ఛాతుర్యము కలిగిన నాయకులను చూచుట లేదు. ప్రాముఖ్యముగా క్రీస్తు స్వభావమును ప్రతిబింబించే నైతిక విలువలు, గుణము గలిగిన వారికొరకు దేవుడు మొదట చూస్తున్నాడు. ఇప్పుడు మన దినములలో ఉన్న పరిపాలకులకంటే చాలా భిన్నమైన నాయకత్వము కొరకు దేవుడు చూస్తున్నాడు. వారికున్న ఆత్మీయ వరములకు అదనముగా, వారు దేవుని కృపచేత ఆవరించబడుట ఆవశ్యకము. యేసుక్రీస్తుతో ఉన్న వ్యక్తిగత అనుభవము ద్వారా వృద్ధి ప్రారంభమౌతుందని జ్ఞాపకము చేసుకొనండి. జీవితములో సంబవించు అనేకమైన జీవిత అనుభవములగుండా మనలను తీసుకువెళ్లువాడు ఆయనే. దేవుడు అన్ని విషయములలో సరిగానుండుటకు పిలచుచున్న ఆ పిలుపులో నీవు ఏ విధముగా మసలుతున్నావు ?

# పరిచారకుని స్వభావము గల నాయకత్వము

**ఉపోద్ఘాతము :** తనను బాగుగా సేవించు వారిని దేవుడు ఘనపరుచుటను గూర్చి ఈ లేఖన భాగములో చూడవచ్చును.

1 తిమోతి. 3 : 8-13

> 8 ఆలాగుననే పరిచారకులు మాన్యులైయుండి, ద్విమనస్కులును, మిగుల మద్యపానాసక్తులును, దుర్లాభమునపేక్షించు
> వారునైయుండక 9 విశ్వాస మర్మమును పవిత్రమైన మనస్సాక్షితో గైకొనువారై యుండవలెను. 10 మరియు వారు మొదట
> పరీక్షింపబడవలెను; తరువాత వారు అనింద్యులైతే పరిచారకులుగా ఉండవచ్చును. 11 అటువలె పరిచర్య చేయు స్త్రీలును
> మాన్యులై కొండెములు చెప్పనివారును, మితానుభవముగలవారును, అన్ని విషయములలో నమ్మకమైన వారునై
> యుండవలెను. 12 పరిచారకులు ఏకపత్నీ పురుషులును, తమ పిల్లలను తమ యింటివారిని బాగుగా ఏలువారునై
> యుండవలెను. 13 పరిచారకులైయుండి ఆ పనిని బాగుగా నెరవేర్చిన వారు మంచి పదవిని సంపాదించుకొని క్రీస్తు
> యేసునందలి విశ్వాసమందు బహుధైర్యము గలవారగుదురు.

1. పరిచారకులుగా బాధ్యత వహిస్తున్న వారి కుండవలసిన <u>అర్హతలు</u> గూర్చి 8-10,12 వ.

   తొమ్మిది విషయాలు :

   i. *<u>గౌరవము గూర్చి</u>*
   ii. *<u>యధార్థత గూర్చి</u>*
   iii. *<u>మద్యపానము గూర్చి</u>*
   iv. *<u>భౌతికమైన వాటిని గూర్చి</u>*
   v. *<u>పవిత్రమైన మనస్సాక్షిని గూర్చి</u>*
   vi. *<u>స్వచ్ఛతను గూర్చి</u>*
   vii. *<u>విశ్వసనీయతను గూర్చి</u>*
   viii. *<u>వివాహమును గూర్చి</u>*
   ix. *<u>కుటుంబ సంరక్షణ గూర్చి</u>*

2. పరిచర్య చేయు <u>నిర్వాహకులు</u>, 11 వ.

   నాలుగు విషయాలు :

   i. *<u>మాన్యత కలిగి యుండుట</u>*
   ii. *<u>నిజాయితీ కలిగియుండుట</u>*
   iii. *<u>మితానుభవము కలిగియుండుట</u>*
   iv. *<u>నమ్మకస్తులై యుండుట</u>*

3. పరిచర్య చేయుటలోనున్న <u>ఘనత</u>, 13 వ.

   రెండు ఘనతలు :

   i. *<u>పరిచర్యను బాగుగా నెరవేర్చిన సంగతి</u>*
   ii. *<u>క్రీస్తు నందు బహుధైర్యము కలిగియుండు సంగతి</u>*

**అనుదిన జీవితానికి అన్వయింపు:**

లోకపు ప్రమాణము బట్టి చూస్తే, సంఘ పెద్దగా బాధ్యత వహించుట అంత ఆకర్షణీయమైనది కాదు. అయినప్పటికీ, మితమైన, స్వయంలేని, క్రీస్తు-మాదిరి పరిచర్యను క్రైస్తవ సహచరులతో కలసి చేయుటలో ఉండే సౌంధర్యము చాలా ప్రత్యేకమైనది. మనము ఎటువంటి ఉద్దేశ్యములు కలిగియున్నామో నిజముగా అది బయలుపరస్తుంది. క్రైస్తత్వమును గమనించేవారు మెచ్చుకొనునట్లు,దృగ్గోచరమైన, పరిపక్వత చెందిన, నీతియుక్తమైన జీవితము జీవించాలని స్త్రీ, పురుష నాయకులకు పౌలు మనవి చేయుచున్నాడు. ఆత్మీయ నాయకుల యొక్క నీతి ఆయన మహిమ నిమిత్తము ప్రకాశించాలని దేవుడు కోరుతున్నాడు. తనను బాగుగా సేవించువారిని దేవుడు ఘనపరచును. సేవ చేయుచున్న నీ హృదయము యేసుకొరకు ఏ విధముగా ప్రకాశించుచున్నది ?

# దేవుని సంఘములో మన ప్రవర్తన

**ఉపోద్ఘాతము :** యేసు క్రీస్తు అనుచరులుగా మనము జయించిన గుంపులో ఉన్నాము మరియు దేవుని యొక్క మహిమను ప్రచురము చేయువారముగా మనము ఉండాలని ఈ లేఖన భాగములో చూడవచ్చును.

1 తిమోతి 3 : 14-16

[14]శీఘ్రముగా నీయొద్దకు వత్తునని నిరీక్షించుచున్నాను; [15]అయినను నేను ఆలస్యము చేసిన యెడల దేవుని మందిరములో, అనగా జీవముగల దేవుని సంఘములో, జనులేలాగు ప్రవర్తింపవలెనో అది నీకు తెలియవలెనని యీసంగతులను నీకు వ్రాయుచున్నాను. ఆ సంఘము సత్యమునకు స్తంభమును ఆధారమునై యున్నది. [16]నిరాక్షేపముగా దైవభక్తిని గూర్చిన మర్మము గొప్పదైయున్నది; ఆయన సశరీరుడుగా ప్రత్యక్షుడయ్యెను ఆత్మ విషయమున నీతిపరుడని తీర్పునొందెను దేవదూతలకు కనబడెను రక్షకుడని జనములలో ప్రకటింపబడెను లోకమందు నమ్మబడెను ఆరోహణుడై తేజోమయుడయ్యెను.

1. పౌలు వ్రాయడానికి హేతువు, 14-15 వ.

2. సంఘము యొక్క నిజమైన స్వభావము మరియు పనిచేయువిధము , 15 వ.
   ఎ. సంఘము యొక్క నిజమైన స్వభావము - దేవుని మందిరముగానుండుట, 15 వ.
   బి. సంఘము పనిచేయువిధము - సత్యమునకు ఆధారము మరియు పునాది, 15 వ.

3. సంఘము యొక్క అమూల్యమైన సత్యములు, 16 వ.
   క్రీస్తు యొక్క మహిమాన్విత సంగతులు :

   i. *ఆయన శరీరుడుగా ప్రత్యేక్షుడయ్యెను*
   ii. *ఆయన ఆత్మ విషయమున నీతిమంతుడని తీర్పునొందెను*
   iii. *ఆయన దేవదూతలకు కనబడెను.*
   iv. *ఆయన రక్షకుడని జనములలో ప్రకటింపబడెను.*
   v. *ఆయన లోకమందు నమ్మబడెను*
   vi. *ఆయన మహిమలో ఆరోహణుడయ్యెను*

**అనుదిన జీవితానికి అన్వయింపు :**

మొదటిగా, ఒక పరిశుద్ధమైన జీవితము కలిగి మనలను మనము ప్రత్యేకపరచుకోవాలి. జీవము గల దేవుని, దైవిక శక్తియందుండు ప్రాముఖ్యతను బట్టి క్రైస్తవ ప్రవర్తన అనే నాడి పనిచేస్తుంది. మన జీవితము ద్వారా మన విశ్వాసము యొక్క యదార్థతను కనబరచాలి. మనము జీవము గల దేవుని సేవించుచున్నాము, ఆయన రక్షణను ప్రకటిస్తూ ఆయన సన్నిధి మరియు శక్తి యందు మనము జీవించాలి. రెండవది, క్రీస్తును గూర్చి కొన్ని సత్యాలు అనగా ఆయన శరీరధారణ, ప్రాయశ్చిత్త మరణము, పునరుత్థానము మరియు ఆరోహణము మూలమైనవి. ఈ సత్యములను నీజీవితమునకు నీవు వ్యక్తిగతముగా అన్వయించు కోకపోతే, నీవు ఓడిపోయే గుంపులో ఉన్నావు. అయితే నీ భక్తి జీవితానికి వీటిని నీవు జతచేసినట్లయితే నీవు జయించే గుంపులో నుండగలవు. ఈ భాగములోనున్న అమూల్యమైన సత్యములు నీ జీవితములో నిజమైయున్నాయా ? ఒక వేళ లేకపోతే ఈ రోజు నుండి అలా ఎందుకుండకూడదు ?

# కడవరి దినముల యొక్క గురుతులు

**ఉపోద్ఘాతము :** మనకు ఇచ్చిన అంతటియందు తాను గుర్తించబడాలని దేవుడు కోరుతున్నట్లు ఈ లేఖన భాగములో చూడవచ్చును.

1 తిమోతి. 4:1-5

> [1]అయితే కడవరి దినములలో కొందరు అబద్ధికుల వేషధారణవలన [2]మోసపరచు ఆత్మలయందును దయ్యముల బోధయందును లక్ష్యముంచి, విశ్వాస భ్రష్టులగుదురని ఆత్మ తేటగా చెప్పుచున్నాడు. [3]ఆ అబద్ధికులు, వాత వేయబడిన మనస్సాక్షి గలవారై, వివాహము నిషేధించుచు, సత్యవిషయమై అనుభవ జ్ఞానముగల విశ్వాసులు కృతజ్ఞతాస్తుతులు చెల్లించి పుచ్చుకొను నిమిత్తము దేవుడు సృజించిన ఆహారవస్తువులను కొన్నిటిని తినుట మానవలెనని చెప్పుచుందురు. [4]దేవుడు సృజించిన ప్రతి వస్తువును మంచిది. కృతజ్ఞతాస్తుతులు చెల్లించి పుచ్చుకొనినయెడల ఏదియు నిషేధింపతగినది కాదు; [5]ఏలయనగా అది దేవుని వాక్యము వలనను ప్రార్థన వలనను పవిత్రపరచబడుచున్నది.

1. *విశ్వాస భ్రష్టత్వము* గూర్చిన హెచ్చరిక,1-3 వ.
   - ఎ. విశ్వాస భ్రష్టత్వము *నిశ్చయపర్చుట*, 1 వ.
   - బి. విశ్వాస భ్రష్టత్వము *వచ్చు కాలము*, 1 వ.
   - సి. విశ్వాస భ్రష్టత్వమునకు *మూలము*, 1 వ.
   - డి. విశ్వాస భ్రష్టత్వము కలుగు మార్గాలు, 2-3 వ.
     - i. *అబద్ధికుల వేషధారణ*, 2 వ.
     - ii. *మనస్సాక్షిని తృణీకరించే అబద్ధికులబోధ*, 3 వ.
2. *మనస్సాక్షి-తృణీకరణకు* వ్యతిరేఖముగా వాదము, 4 వ.
3. *ఆహారము ఆశీర్వదించబడుటను* గూర్చిన వాదము, 5 వ.

**అనుదిన జీవితానికి అన్వయింపు :**
విశ్వాస భ్రష్టత్వము సంఘమునకు ఎల్లప్పుడు మితిలేని ప్రమాదము. విశ్వాస భ్రష్టత్వమును ప్రేరేపించే అబద్ధబోధలను నివారించి, దేవుని వాక్యమునకు మనము చెవియొగ్గాలి. జ్ఞాపకముంచుకొనండి, విశ్వాస భ్రష్టత్వమనునది ఒకరిని క్రైస్తవ విశ్వాసము నుండి వేరుచేసి, ప్రాముఖ్యమైన బైబిలు సత్యాలనుండి మరల్చుతుంది. విశ్వాసులు క్రీస్తునందు సంపూర్ణులు, మరియు పాపము నుండి రక్షించబడుటకు, దేవుని ముందు నీతిమంతులుగా నుండుటకు భౌతికముగా తృణీకరించుకొను పద్ధతులు పాటించనవసరం లేదు. ఇది కేవలము క్రీస్తులోనే కనుగొనబడుచున్నది. చట్టబద్ధతలో ఉండే ముప్పు ఏమంటే, స్వేచ్ఛను పొందుటను మరియు పరిశుద్ధాత్మ శక్తిలో విడుదల పొందుటను ఇది నిలువరిస్తుంది. ఈ చట్టబద్ధత దేవునికి కృతజ్ఞత తెలుపుటను నాశనము చేస్తుంది, ఏలయనగా మనము దేవుడు దయచేసిన కృపను గుర్తించుటలో విఫలమయ్యేలా చేస్తుంది మరియు దేవుని రక్షణను మనము సంపాదించుకున్నామన్న భావన కలుగజేస్తుంది. విశ్వాస భ్రష్టత్వము మరియు మనస్సాక్షి-తృణీకరణ గూర్చిన హెచ్చరికలు వినుచున్నావా ? ఈ దినమున ప్రతీది కృతజ్ఞతాస్తుతులు చెల్లించి పుచ్చుకొనుచున్నావా ?

# దైవభక్తిని గూర్చిన తర్ఫీదు

**ఉపోద్ఘాతము :** సరియైన వాటికి ప్రాధాన్యతనిస్తూ దైవభక్తిని వెదకాలని దేవుడు ఆశిస్తున్నట్లు ఈ లేఖన భాగములో చూడవచ్చును.

1 తిమోతి. 4 :6-11

> 6ఈ సంగతులను సహోదరులకు వివరించిన యెడల, నీవు అనుసరించుచు వచ్చిన విశ్వాససుబోధ సంబంధమైన
> వాక్యములచేత పెంపారుచు క్రీస్తు యేసునకు మంచి పరిచారకుడవై యుందువు. 7అపవిత్రములైన ముసలమ్మ ముచ్చటలను
> విసర్జించి, దైవభక్తి విషయములో నీకునీవే సాధకము చేసికొనుము. 8శరీర సంబంధమైన సాధకము కొంచెము
> మట్టుకే ప్రయోజనకరమవును గాని దైవభక్తి యిప్పటి జీవము విషయములోను రాబోవు జీవము విషయములోను
> వాగ్దానముతో కూడిన దైనందున అది అన్ని విషయములలో ప్రయోజనకరమవును. 9ఈ వాక్యము నమ్మదగినదియు
> పూర్ణాంగీకారమునకు యోగ్యమునైయున్నది. 10మనుష్యులకందరికి రక్షకుడును, మరి విశేషముగా విశ్వాసులకు
> రక్షకుడునైన జీవము గల దేవుని యందు మనము నిరీక్షణ నుంచి యున్నాము గనుక ఇందు నిమిత్తము ప్రయాసముతో
> పాటుపడు చున్నాము. 11ఈ సంగతుల నాజ్ఞాపించి బోధించుము.

1. దైవికమైన మాదిరితో జీవించుట, 6 వ.
   - ఎ. *మంచి పరిచారకునిగా* నుండుట యొక్క ప్రాముఖ్యత, 6 వ.
   - బి. ఆత్మీయ అభివృద్ధికి *ఆహారము*, 6 వ.
     - i. *విశ్వాస సంబంధమైన వాక్యము*, 6 వ.
     - ii. *సుభోద*, 6 వ.

2. *కలవరములను* మరియు *మూఢ భక్తిని* నివారించుట, 7 వ.

3. దైవభక్తి శిక్షణను సాధకము చేయుట, 7 - 10 వ.
   - ఎ. *శరీర సంబంధమైన సాధకము* వలన సమస్య, 7 - 8 వ.
   - బి. *ఆత్మ సంబంధమైన సాధకము* యొక్క ప్రయోజనకరము, 8 -10 వ.
     - i. దైవ భక్తి వలన *ప్రయోజనములు*, 8 - 10 వ.
     - ii. దైవ భక్తి *అనుసరణ*, 10 వ.

4. ఈ సంగతులను అభ్యసించుము, 11 వ.

**అనుదిన జీవితానికి అన్వయింపు :**

సూర్యోదయమును చూచునప్పుడెల్లా, నూతన ప్రారంభములో దేవుడుమనతో నెపుడూ ఉంటున్నాడని నీవు జ్ఞాపకము చేసుకో. అయితే మనము క్రీస్తును సేవించుచుండగా, దోషమును భహిర్గతము చేసి దానికి వ్యతిరేఖముగా నిలవబడాలి. యదార్థతలో నిలచియుండులాగున మనము వ్యక్తిగత పరిశుద్ధతను వృద్ధి చేయాలి. వ్యక్తిగత పరిశుద్ధత, అబద్ధబోధలకు విరుగుడుగానున్నది. దైవభక్తిని గూర్చిన ఈ తర్ఫీదులో నీవు ఏ విధముగానున్నావు ?

# మాదిరి జీవితము వలన కలుగు స్థిరమైన ఫలము

**ఉపోద్ఘాతము :** క్రీస్తును వెంబడిస్తూ ఉండగా, స్థిరమైన ఫలమును కలుగజేయు మాదిరికరమైన జీవితము యొక్క ప్రాముఖ్యతను నాయకులముగా మనము గ్రహించాలని ఈ లేఖనములో మనము చూడవచ్చును.

1 తిమోతి 4 : 12 - 16

> [12]నీ యౌవనమునుబట్టి ఎవడును నిన్ను తృణీకరింపనియ్యకుము గాని, మాటలోను, ప్రవర్తనలోను, ప్రేమలోను, విశ్వాసములోను, పవిత్రతలోను, విశ్వాసులకు మాదిరిగా ఉండుము. [13]నేను వచ్చు వరకు చదువుటయందును, హెచ్చరించుటయందును, బోధించుటయందును జాగ్రత్తగా ఉండుము. [14]పెద్దలు హస్త నిక్షేపణము చేయగా ప్రవచన మూలమున నీకు అనుగ్రహింపబడి నీలో ఉన్న వరమును అలక్ష్యము చేయకుము. [15]నీ అభివృద్ధి అందరికి తేటగా కనబడునిమిత్తము వీటిని మనస్కరించుము, వీటియందే సాధకము చేసికొనుము. [16]నిన్ను గూర్చియు నీ బోధను గూర్చియు జాగ్రత్త కలిగియుండుము, వీటిలో నిలుకడగా ఉండుము ; నీవీలాగు చేసి నిన్నును నీ బోధ వినువారిని రక్షించుకొందువు.

1. ఒక *మాదిరికరముగా* జీవించుట, 12 వ.
   - ఎ. *ప్రతికూలమైన* హెచ్చరిక, 12 వ.
   - బి. మాదిరకరమైన జీవితానికి ఐదు అనుకూల అంశాలు, 12 వ.
     - i. *మాటలో శ్రేష్ఠత*
     - ii. *ప్రవర్తనలో శ్రేష్ఠత*
     - iii. *ప్రేమలో శ్రేష్ఠత*
     - iv. *విశ్వాసములో శ్రేష్ఠత*
     - v. *పవిత్రతలో శ్రేష్ఠత*
2. నీ పరిచర్యను నెరవేర్చుట, 13 - 16 వ.
   - ఎ. తిమోతి యొక్క *బహిరంగ* పరిచర్య, 13 వ.
     - i. *లేఖనములను బహిరంగముగా చదువుట*, 13 వ.
     - ii. *ప్రకటించుట*, 13 వ.
     - iii. *బోధించుట*, 13 వ.
   - బి. తిమోతి యొక్క ఏకాంత *భక్తి జీవితము*, 15-16 వ.
     - i. వ్యక్తిగత *భక్తి* జీవితములో *శ్రద్ధ*కలిగియుండుము, 15 వ.
     - ii. *జవాబుదారుగా* ఉండుము, 16 వ.
     - iii. దేవుని పనియందు *నిలకడగా* ఉండుము, 16 వ.

**అనుదిన జీవితానికి అన్వయింపు :**

సంఘ నాయకులు మోసుకొనిపోయెడి భక్తి పూర్వకమైన భారములను పౌలు మాటలు ఈ లేఖనములో స్పష్టముగా జ్ఞాపకము చేయుచున్నవి. ఆత్మీయ నాయకత్వము స్థానిక సంఘమునకు క్షేమము కలుగులాగున గొప్ప ప్రభావము కలుగజేయునని మనము చూడవచ్చును. అలాగుననే ఆత్మీయ నాయకత్వము ప్రభావము కలుగజేయకపోతే స్థానిక సంఘము అభివృద్ధికి ఆటంకము కలుగుతుందని కూడా మనమెరుగుదుము. అంత్యమునకు క్రీస్తే తన సంఘమునకు నాయకుడని ఎంచి వెంబడించుటకు ప్రభావవంతులైన ఆత్మీయ నాయకులు తప్పకా పరిశుద్ధాత్మచేత నింపబడాలి. నీ అనుదిన జీవితములో ఎటువంటి మాదిరిని నీవు విడచిపెడుతున్నావు ?

# దైవికమైన సంబంధములను అభివృద్ధి చేయుట.

**ఉపోద్ఘాతము :** దేవుని సంఘముగా మనము ఆశీర్వాదము పొందాలంటే, మన చుట్టూ ఉన్న వారితో బైబిలానుసారమైన సంబంధములు కలిగి యుండాలని ఈ లేఖన భాగము నుండి మనము చూడవచ్చును.

1 తిమోతి 5 : 1 - 8

> 1వృద్ధుని గద్దింపక తండ్రిగా భావించి అతని హెచ్చరించుము. 2అన్నదమ్ములని యౌవనులను, తల్లులని వృద్ధ స్త్రీలను,
> అక్కచెల్లెండ్రని పూర్ణపవిత్రతో యౌవన స్త్రీలను హెచ్చరించుము. 3నిజముగా అనాథలైన విధవరాండ్రను సన్మానింపుము.
> 4అయితే ఏ విధవరాలికైనను పిల్లలుగాని మనుమలుగాని యుండిన యెడల, వీరు మొదట తమ యింటివారి యెడల
> భక్తి కనుపరచుటకును, తమ తలిదండ్రులకు ప్రత్యుపకారము చేయుటకును నేర్చుకొనవలెను; ఇది దేవుని
> దృష్టికనుకూలమైయున్నది. 5అయితే నిజముగా అనాథయైన విధవరాలు ఏకాకియైయుండి, దేవుని మీదనే తన
> నిరీక్షణనుంచుకొని, విజ్ఞాపనలయందును ప్రార్థనలయందును రేయింబగలు నిలుకడగా ఉండును. 6సుఖభోగములయందు
> ప్రవర్తించునది బ్రదుకు చుండియు చచ్చినదైయుండును. 7వారు నిందారహితులై యుండునట్లు ఈలాగు ఆజ్ఞాపించుము.
> 8ఎవడైనను స్వకీయులను, విశేషముగా తన యింటివారిని, సంరక్షింపక పోయిన యెడల వాడు విశ్వాస త్యాగము
> చేసినవాడై అవిశ్వాసికన్న చెడ్డవాడై యుండును.

ఆరువిషయాలలో మన సంబధాలు :

1. *వృద్ధులతో* మన సంబంధము, 1 వ.
2. *యౌవనులతో* మన సంబధము, 1 వ.
3. *వృద్ధస్త్రీలతో* మన సంబధము, 2 వ.
4. *యౌవనస్త్రీలతో* మన సంబధము, 2 వ.
5. *విధవరాండ్రకు* సంఘము చేయవలసిన పరిచర్య, 3-6 వ.
    - ఎ. మన సంఘములో విధవరాండ్రును *సన్మానించాలి*, 3 వ.
    - బి. విదవరాండ్రలో వివిధ *వర్గములవారు*, 4-6 వ.
    - సి. *పిల్లలుగల* విధవరాండ్రు, 4 వ.
    - డి. నిజముగా *అనాథయైన* విధవరాలు, 6 వ.
    - ఇ. *శరీరానుసారముగా* జీవించు విధవరాలు, 6 వ.
6. తన *యింటివారిని* సంరక్షించు సూచనలు, 7-8 వ.

**అనుదిన జీవితానికి అన్వయింపు :**

ఇతరుల కంటే ఎక్కువగా క్రైస్తవులు మేలు చేయాలని చెప్పుట మాత్రమే కాదు గాని, ఇతరుల కంటే మనము ఎక్కువ మేలు చేయగలగాలి. మనలను ప్రేరేపించటానికి యేసు ఉంచిన మాదిరి మరియు మన క్రియలను బలపరచడానికి పరిశుద్ధాత్మ శక్తి మనలో నివాసముంటున్నది. విధవరాండ్రుకు పరిచర్య చేయుట ప్రతివిశ్వాసితో ప్రారంభమౌతుంది. మనము వ్యక్తిగతముగా చేయలేని దానిని సామూహికముగ చేయలేము. అవసరతలో ఉన్న వారిపట్ల యేసు చూపిన శ్రద్ధ దేవుని యొక్క హృదయ వాంఛ నెరవేర్చబడుట చూడవచ్చును. దేవుడు నీకిచ్చిన వారిపట్ల మంచి సంబధములు కలిగియుండే విషయములో నీవు ఏవిధమైన దేవుని యొక్క హృదయవాంఛను ప్రతిబింబింపజేయుచున్నావు ?

# బీదలకు సహాయము చేయుట

**ఉపోద్ఘాతము :** మనము దేవుని వాక్యమును పూర్తిగా దాని సాంస్కృతిక సందర్భమును బట్టి అర్థముచేసుకోలేక పోయినా, అది మన జీవితాలలో అన్వయించబడుతుంది అని ఈ లేఖన భాగములో మనము చూడవచ్చును.

1 తిమోతి 5 : 9 - 16

> [9]అరువది ఏండ్ల కంటే తక్కువ వయస్సు లేక, ఒక్క పురుషునికే భార్యయై, [10]సత్క్రియలకు పేరుపొందిన విధవరాలు
> పిల్లలను పెంచి, పరదేశులకు ఆతిథ్యమిచ్చి, పరిశుద్ధుల పాదములు కడిగి, శ్రమ పడువారికి సహాయము చేసి, ప్రతి
> సత్కార్యము చేయబూను కొనినదైతే ఆమెను విధవరాండ్రలెక్కలో చేర్చవచ్చును. [11-12]యౌవనస్థులైన విధవరాండ్రను
> లెక్కలో చేర్చవద్దు ; వారు క్రీస్తునకు విరోధముగా నిరంకుశలైనప్పుడు తమ మొదటి విశ్వాసమును వదలుకొనిరను
> తీర్పుపొందిన వారై పెండ్లాడగోరుదురు. [13]మరియు వారు ఇంటింట తిరుగులాడుచు, బద్ధకురాండ్రగుటకు మాత్రమేగాక,
> ఆడరాని మాటలాడుచు, వదరు బోతులును పరులజోలికి పోవువారునగుటకును నేర్చుకొందురు. [14]కాబట్టి యౌవన
> స్త్రీలు వివాహము చేసికొని పిల్లలను కని గృహపరిపాలన జరిగించుచు, నిందించుటకు విరోధికి అవకాశమియ్య
> కుండవలెనని కోరుచున్నాను. [15]ఇంతకు ముందే కొందరు త్రోవనుండి తొలగిపోయి సాతానును వెంబడించినవారైరి.
> [16]విశ్వాసురాలైన యే స్త్రీ యింటనైనను విధవరాండ్రుండిన యెడల, సంఘము నిజముగా అనాథలైన విధవరాండ్రకు
> సహాయము చేయుటకై దానిమీద భారము లేకుండా ఆమెయే వీరికి సహాయము చేయవలెను.

1. సంఘము చేత <u>సహాయము</u> చేయబడు విధవరాండ్రకుండవలసిన అర్హతలు, 9-10వ.
   - ఎ. గుణమునకు సంబంధించిన అర్హతలు, 9-10 వ.
     - i. <u>*కనీసము 60 సంగి వయస్సు ఉండాలి.*</u>
     - ii. <u>*ఒక్క పురుషునికి భార్యయై యుండాలి.*</u>
     - iii. <u>*సత్క్రియలకు పేరుపొందినదై యుండాలి.*</u>
   - బి. పరిచర్యకు సంబంధించిన అర్హతలు, 10 వ.
     - i. <u>*పిల్లలను పెంచాలి.*</u>
     - ii. <u>*ఆతిథ్యమివ్వాలి.*</u>
     - iii. <u>*స్వలాభాపేక్ష లేకుండ పనిచేయాలి.*</u>
     - iv. <u>*బీదలకు సహాయము చేయాలి.*</u>
     - v. <u>*సత్కార్యములు చేయబూనుకోవాలి.*</u>
2. <u>యౌవన</u> విధవరాండ్రకు కొన్ని <u>సూచనలు</u> 11-15 వ.
   - ఎ. వారు <u>లెక్కలో</u> చేర్చబడకూడదు. 11-13 వ.
   - బి. వారు <u>సరియైన విధానములో వివాహము</u> చేసికొనాలి. 14 వ.
3. <u>ఇతరులకు</u> సహాయము చేయగల స్త్రీలకు <u>సూచనలు</u>, 16 వ.

**అనుదిన జీవితానికి అన్వయింపు :**
ఆది సంఘములో బీదలపట్ల శ్రద్ధ చూపించబడినది. మరియు వారికి సహాయము చేయబడినది. ఈ మంచి మాదిరిని ఈ దినమున సంఘము కూడ వెంబడించాలి. విధవరాండ్రపట్ల దేవుని యొక్క ప్రత్యేకమైన ప్రేమ, శ్రద్ధ తన ప్రజల యొక్క క్రియలలో ప్రతిబింబించాలి. ఈ పాతనింబధన నియమము క్రొత్త నిబంధనలో కూడా కనుగొనబడినది. పౌలు యొక్క సలహా మూడు విషయాలపైన దృష్టించబడినది – సన్మానము, కనికరము మరియు బాధ్యత. విశ్వాసులందరి యొక్క బాధ్యతాయుతమైన క్రియలు దేవుని మహిమపరచుటలో మిక్కిలి విశ్వసనీయతను పొందుతాయి, అవి క్రీస్తుశరీరములో బయలుపర్చబడతాయి. నీ జీవితము మరియు ఇతరులను నీవు ఆదరించు విధానము యేసుక్రీస్తు ముందు విశ్వసనీయమైన సాక్ష్యముగానున్నాయా ?

# వ్యక్తిగత పరిశుద్ధతను అనుసరించుట

**ఉపోద్ఘాతము :** మనము పరిశుద్ధతను అనుసరిస్తుండగా జీవితములోని ప్రతి పరిస్థితికి దేవుని వాక్యము అన్వయించబడునని జ్ఞాపకము చేసికొనుట ప్రాముఖ్యమని ఈ లేఖన భాగములో నేర్చుకుంటాము.

1 తిమోతి 5 : 17 - 25

> 17బాగుగా పాలనచేయు పెద్దలను, విశేషముగా వాక్యమందును ఉపదేశమందును ప్రయాసపడువారిని, రెట్టింపు
> సన్మానమునకు పాత్రులనుగా ఎంచవలెను. 18ఇందుకు నూర్చెడి యెద్దు మూతికి చిక్కము వేయవద్దు అని లేఖనము
> చెప్పుచున్నది. మరియు పనివాడు తన జీతమునకు పాత్రుడు, 19ఇద్దరు ముగ్గురు సాక్షులుంటేనే గాని పెద్ద మీద
> దోషారోపణ అంగీకరింపకుము. 20ఇతరులు భయపడునిమిత్తము పాపము చేయువారిని అందరియెదుట గద్దింపుము.
> 21విరోధ బుద్ధితో నైనను పక్షపాతముతోనైనను ఏమియు చేయక, నేను చెప్పిన ఈ సంగతులను గైకొనవలెనని దేవుని
> యెదుటను, క్రీస్తుయేసు ఎదుటను, ఏర్పరచబడిన దేవదూతల యెదుటను నీకు ఆనబెట్టుచున్నాను. 22త్వరపడి యెవని
> మీదనైనను హస్తనిక్షేపణము చేయకుము. పరుల పాపములలో పాలివాడవై యుండకుము. నీవు పవిత్రుడవుగా ఉ
> ండునట్లు చూచుకొనుము. 23ఇకమీదట నీళ్లే త్రాగక నీకడుపు జబ్బునిమిత్తమును తరచుగావచ్చు బలహీనతల కోసరమును
> ద్రాక్షారసము కొంచెముగా పుచ్చుకొనుము. 24కొందరి పాపములు తేటగా బయలుపడి న్యాయపు తీర్పునకు ముందుగా
> నడుచుచున్నవి, మరికొందరి పాపములు వారివెంట వెళ్ళుచున్నవి. 25అటువలె మంచికార్యములు తేటగా
> బయలుపడుచున్నవి, బయలుపడనివి దాచబడనేరవు.

1. పెద్దల విషయంలో సూచనలు, 17–20 వ.
   - ఎ. పెద్దవారికి ఆర్థికపరమైన సహాయము, 17–18 వ.
   - బి. పెద్దల యొక్క ప్రసిద్ధిని కాపాడుట, 19 వ.
   - సి. పెద్దవారిని క్రమపరచు విధము, 20 వ.
2. తిమోతికి ప్రత్యేకమైన మార్గదర్శకాలు, 21 వ.
   - ఎ. పక్షపాతమును నివారించాలి, 21 వ.
   - బి. త్వరపడి హెచ్చించే కార్యములు నివారించాలి, 22 వ.
   - సి. నిన్ను నీవు పవిత్రముగా నుంచుకొనుము, 22 వ.
   - డి. నిన్ను నీవు జాగ్రత్తగా చూచుకొనుము, 23 వ.
   - ఇ. దేవుడు సమస్తమును ఎరిగియున్నాడని జ్ఞాపకముంచుకో, 24–25 వ.

**అనుదిన జీవితానికి అన్వయింపు :**
సంఘము చేయు పనులలో సంఘ పిలుపును నెరవేర్చునట్లు బలమైన నాయకత్వమును తయారు చేయుట క్లిష్టమైన విషయమని ఈ లేఖన భాగములో మనము చూడవచ్చును. నాణ్యమైన సంఘ నాయకత్వము క్లిష్టమైనది. ఒక సంఘములో వారి నాయకత్వపు యథార్థత, సమర్పణ స్థాయిని అరుదుగా మాత్రమే అధిగమిస్తాయి. సంఘ పెద్దల యొక్క పనులు స్పష్టముగా లేఖనములలో నిర్వచించబడలేదు గాని, వారి ఆత్మీయ అర్హతలు గూర్చి చెప్పబడినది. సంఘములలో నాయకులు చురుకైన దర్శనము కలిగి, చాలా మట్టుకు ఆత్మ సంబంధమైన పాత్రలు చేపట్టవలసిన అవసరత ఎంతైన ఉంది. దేవుడు కోరుకొనిన విధముగా నీవుండుటకు ఎటువంటి సూచనలను మరియు ఆత్మీయ క్రమశిక్షణలను నీవు నీ జీవితములోనికి తీసుకొనుచున్నావు ?

# సంతుష్టి నొందుటలో నుండు ఆనందము

**ఉపోద్ఘాతము :** నిజమైన ఆనందము వృద్ధి చెందుటకు, సంతుష్టి అనేది ఒక పొలము వలె నుండుటను ఈ లేఖన భాగములో మనము చూడవచ్చును.

1 తిమోతి 6 : 1-8

> [1]దేవుని నామమును ఆయన బోధయు దూషింపబడకుండునట్లు దాసత్వమను కాడిక్రింద ఉన్నవారందరును, తమ
> యజమానులు పూర్ణమైన ఘనతకు పాత్రులని యెంచవలెను. [2]విశ్వాసులైన యజమానులు గల దాసులు తమ
> యజమానులు సహోదరులని వారిని తృణీకరింపక, తమ సేవాఫలము పొందువారు విశ్వాసులును ప్రియులునై యున్నారని
> మరి యెక్కువగా వారికి సేవ చేయవలెను; ఈ సంగతులు బోధించుచు వారిని హెచ్చరించుము. [3]ఎవడైనను మన
> ప్రభువైన యేసుక్రీస్తు యొక్క హితవాక్యములను దైవభక్తికి అనుగుణ్యమైన బోధను అంగీకరింపక, భిన్నమైన
> బోధనుపదేశించినయెడల [4]వాడేమియు ఎరుగక తర్కములను గూర్చియు వాగ్వాదములను గూర్చియు వ్యర్థముగా
> ప్రయాసపడుచు గర్వాంధుడగును. వీటి మూలముగా అసూయ కలహము దూషణలు దురనుమానములును,
> [5]చెడిపోయిన మనస్సు కలిగి సత్యహీనులై దైవభక్తి లాభసాధనమనుకొను మనుష్యుల వ్యర్థ వివాదములును కలుగుచున్నవి.
> [6]సంతుష్టి సహితమైన దైవభక్తి గొప్పలాభసాధనమైయున్నది. [7]మన మీ లోకములోనికి ఏమియు తేలేదు, [8]దీనిలో
> నుండి ఏమియు తీసికొనిపోలేము. కాగా అన్నవస్త్రములు గలవారమైయుండి వాటితో తృప్తిపొందియుందము.

1. దాసుల యొక్క *విధులు*,1-2 వ.
   - ఎ. *అవిశ్వాసులైన* యజమానులున్నవారు, 1 వ.
   - బి. *విశ్వాసులైన* యజమానులున్నవారు, 2 వ.
2. అబద్ధ బోధను గూర్చిన *వివరణ* మరియు *ఆక్షేపణ*, 3-5 వ.
   - ఎ. అబద్ధ బోధకుల *గురుతు*, 3-4 వ.
   - బి. అబద్ధ బోధకుల *ఆలోచనా విధానము*, 4-5 వ.
   - సి. అబద్ధ బోధకుల *ఉద్దేశ్యములు*, 5 వ.
3. *సంతుష్టినొందుట*కు నిజమైన మూలాధారము, 6-8 వ.
   - ఎ. *గొప్ప లాభసాధనమునకు* మార్గము, 6-7 వ.
   - బి. నీకు కలిగియున్న దానియందు *ఆనందించుట*, 8 వ.

**అనుదిన జీవితానికి అన్వయింపు :**

ఈ దినమున సంఘము సమాజములో గుర్తింపునొందుచున్నది మరియు పరిశుద్ధమైన దేవునికి ఆయాసకరమైన సామాజిక రుగ్మతులను ఎదిరించుటకు అవకాశము అచ్చటఉన్నది. లోకము యొక్క చీకటి, నాశనములకు ప్రతిగా మనము ఉప్పు మరియు వెలుగువలె ఉండాలి. ఏదిఏమైన సంఘము యొక్క ప్రపథమైన పిలుపు అది కాదు సుమా. మన ప్రథమ పిలుపు ఏదనగా, దేవుని రాజ్యాన్ని మరియు ఆయన నీతినివెదకి, సువార్త యొక్క మహిమాన్వితమైన సత్యములను ప్రకటించుటయే. సరియైన బోధకుండిన అంతిమ పరీక్షయేదనగా, అది దైవత్వమును మరియు సంతుష్టిని కలుగజేయుచున్నదా లేదా అనునదియే. దేవుని మహిమ నిమిత్తము నీ పరిచర్య ద్వారా కలుగుచున్న ఫలము ఏమిటి ?

# ధనాపేక్ష వలన కలుగు ముప్పు

**ఉపోద్ఘాతము :** జీవితములో దనాపేక్షయందు దృష్టి కలిగియుండుటలో ఉన్న ముప్పును మరియు నిజముగా మన దృష్టి దేనిపై నుండవలెనో అను దానిని ఈ లేఖన భాగములో మనము పరిగణించుదము.

1 తిమోతి 6 : 9-16

> [9]ధనవంతులగుటకు అపేక్షించువారు శోధనలోను, ఉరిలోను, అవివేక యుక్తములును హానికరములునైన అనేక
> దురాశలలోను పడుదురు. అట్టివి మనుష్యులను నష్టములోను నాశనములోను ముంచివేయును. [10]ఎందుకనగా ధనాపేక్ష
> సమస్తమైన కీడులకు మూలము; కొందరు దానిని ఆశించి విశ్వాసమునుండి తొలగిపోయి నానాబాధలతో తమ్మును
> తామే పొడుచుకొనిరి. [11]దైవజనుడా, నీవైతే వీటిని విసర్జించి, నీతిని భక్తిని విశ్వాసమును ప్రేమను ఓర్పును సాత్వికమును
> సంపాదించుకొనుటకు ప్రయాసపడుము. [12]విశ్వాస సంబంధమైన మంచిపోరాటము పోరాడుము, నిత్యజీవమును
> చేపట్టుము. దానిపొందుటకు నీవు పిలవబడి అనేక సాక్షుల యెదట మంచి ఒప్పుకోలు ఒప్పుకొంటివి. [13]సమస్తమునకు
> జీవాధారకుడైన దేవుని యెదుటను, పొంతి పిలాతునొద్ద ధైర్యముగా ఒప్పుకొని సాక్ష్యమిచ్చిన క్రీస్తుయేసు ఎదుటను,
> [14]మన ప్రభువైన యేసుక్రీస్తు ప్రత్యక్షమగువరకు నీవు నిష్కళంకముగాను అనింద్యముగాను ఈ ఆజ్ఞను గైకొనవలెనని
> నీకు ఆజ్ఞాపించుచున్నాను. [15]శ్రీమంతుదును అద్వితీయుడునగు సర్వాధిపతి యుక్తకాలములయందు ఆ ప్రత్యక్షతను
> కనుపరచును. ఆ సర్వాధిపతి రాజులకు రాజును ప్రభువులకు ప్రభువునైయున్నాడు. [16]సమీపింపరాని తేజస్సులో
> ఆయన మాత్రమే వసించుచు అమరత్వము గలవాడైయున్నాడు. మనుష్యులలో ఎవడును ఆయనను చూడలేదు,
> ఎవడును చూడనేరడు ; ఆయనకు ఘనతయు శాశ్వతమైన ప్రభావమును కలిగియుండును గాక. ఆమెన్

1. మనము వేటిని <u>*విసర్జించాలి*</u>, 9 -11వ
   ఎ. <u>*త్వరగా ధవంతులమయ్యే ఉపాయములను*</u> మనము విసర్జించాలి, 9 వ.
   బి. <u>*ధనాపేక్షను*</u> మనము విసర్జించాలి, 10-11 వ.

2. మనము వేటిని <u>*సంపాదించుకోవాలి*</u>, 11 వ.
   మనము అనుసరించాల్సినవి ఆరు ఉన్నాయి :
   - i. <u>*నీతిని*</u>
   - ii. <u>*భక్తిని*</u>
   - iii. <u>*విశ్వాసమును*</u>
   - iv. <u>*ప్రేమను*</u>
   - v. <u>*ఓర్పును*</u>
   - vi. <u>*సాత్వికమును*</u>

3. మనము వేటికొరకు <u>*పోరాడాలి*</u>, 12 వ.

4. మన <u>*విశ్వాసము*</u>ను ఎచ్చట ఉంచాలి, 13-16 వ.
   ఎ. పౌలు యొక్క <u>*ఆజ్ఞ*</u>, 13-14 వ.
   బి. పౌలు యొక్క <u>*చరమగీతం*</u>, 15-16 వ.

**అనుదిన జీవితానికి అన్వయింపు :**

ధనాపేక్ష వలన కలుగు రోగము మరియు ముప్పును గూర్చి వాస్తవమైన హెచ్చరిక ఈ వాక్యభాగములో ఉంది. ధనాపేక్ష అనగా మితిమీరి సంపదను కలిగియుండాలని ఆశించుట. దురాశకలిగిన సాంప్రదాయములో జీవించుచున్నప్పుడు, దేవునికి బదులు మిగతా వాటిని ప్రేమించుట చాలా సులువు. దేవుని మహిమార్థము జీవించుటయే జీవితములో గొప్పసంగతి. మన దేవుడు మహోన్నతుడైనందున, మనము సేవించుచున్న పునరుత్థానుడైన మన రక్షకుని గొప్పతనమును మనము మరువకయుందుము. జీవించుచున్న రక్షకుని ఈ దినమున నీవెరుగుదువా? మన ప్రభువైన యేసుక్రీస్తు ప్రత్యక్షత కొరకు నీవు సిద్ధముగా యున్నావా?

# పరలోక ధనము

**ఉపోద్ఘాతము :** మనము పరలోకమునకు ధనము తీసుకొనిపోలేము గాని, నిత్యత్వము కొరకు ధనమును పెట్టుబడి చేయవచ్చునని ఈ లేఖన భాగములో మనము చూడవచ్చును.

1 తిమోతి. 6 : 17-21

[17]ఇహమందు ధనవంతులైన వారు గర్విష్ఠులు కాక, అస్థిరమైన ధనమునందు నమ్మికయుంచక, సుఖముగా అనుభవించుటకు సమస్తమును మనకు ధారాళముగ దయచేయుదేవుని యందే నమ్మికయుంచుడని ఆజ్ఞాపించుము.
[18]వారు వాస్తవమైన జీవమును సంపాదించుకొను నిమిత్తము, రాబోవు కాలమునకు మంచి పునాది తమకొరకు వేసికొనుచు, మేలు చేయువారును, సత్క్రియలు అను ధనము గలవారును, ఔదార్యము గలవారును, [19]తమ ధనములో ఇతరులకు పాలిచ్చువారునై యుండవలెనని వారికి ఆజ్ఞాపించుము. [20]ఓ తిమోతీ, నీకు అప్పగింపబడినదానిని కాపాడి, అపవిత్రమైన వట్టిమాటలకును, జ్ఞానమని అబద్ధముగా చెప్పబడిన విపరీత వాదములకును దూరముగా ఉండుము.
[21]ఆ విషయములో ప్రవీణులమని కొందరనుకొని విశ్వాస విషయము తప్పిపోయిరి. కృప మీకు తోడైయుండును గాక.

1. ధనము వలన కలుగు *ఆపద* మరియు *అవకాశములు*, 17-19 వ.
   - ఎ. *అణుకువకలిగి* యుండుట, 17 వ.
   - బి. ధనమును గాక *దేవునియందు నమ్మకముంచుట*, 17 వ.
   - సి. *దేవుడిచ్చు* దానియందు *ఆనందించుట*, 17 వ.
   - డి. *దేవుడిచ్చు* దానిని *ఉపయోగించుట*, 18-19 వ.

2. *నమ్మకముగానుండునట్లు* చివరి ప్రోత్సాహము, 20-21 వ.

3. చిన్నదియైన గాని శక్తివంతమైన *ప్రార్థన*, 21 వ.

**అనుదిన జీవితానికి అన్వయింపు :**
ఈ పత్రికను వ్రాయుచున్నప్పుడు సంఘమంతయు తన మనస్సులో ఉంది. అయినప్పటికీ, ఇది ప్రత్యేకముగా సంఘ పెద్దలకు ఉద్దేశించియున్నాడు. కేవలము తిమోతి మాత్రమే అపోస్తులుని యొక్క మాటలు వినుటకాదుగాని, మనమందరము ఈ మాటలు విని, విధేయత చూపించవలసిన భాద్యతయున్నది. మనమందరము మంచిపోరాటము పోరాడుచుండగా, పరలోకపు ధనమును సమకూర్చుకొనుటలో మనము బలవంతులమై యుందుము ఏలయనగా అచ్చట అది నశించదు. ఈ ప్రకారము మనము క్రీస్తును ధనముగా పొందుకొని, పరలోకమందున్న మన తండ్రిని మహిమపరచుదుము. కావున నీవు దాచుకొను ఖాతా ఎచ్చట ఉన్నది ? అది స్థానిక బ్యాంకులో ఉన్నదా లేక ప్రభువైన యేసు చేతులలో ఉన్నదా ?

# సమర్పించబడిన జీవితము

**ఉపోద్ఘాతము :** మన పూర్తి జీవితము ఆయనకు సమర్పించబడాలని దేవుడు కోరుతున్నట్లు ఈ లేఖన భాగములో మనము చూడవచ్చును.

అపో.కా. 16:1-5

> [1]పౌలు దెర్బేకును లుస్త్రకును వచ్చెను. అక్కడ తిమోతి అను ఒక శిష్యుడుండెను. అతడు విశ్వసించిన యొక యూదురాలి కుమారుడు, అతని తండ్రి గ్రీసు దేశస్థుడు. [2]అతడు లుస్త్రలోను ఈకొనియలోను ఉన్న సహోదరుల వలన మంచిపేరు పొందినవాడు. [3]అతడు తనతోకూడ బయలుదేరిరావలెనని పౌలు కోరి, అతని తండ్రి గ్రీసు దేశస్థుడని ఆప్రదేశములోని యూదులకందరికి తెలియును గనుగ వారినిబట్టి అతని తీసికొని సున్నతి చేయించెను. [4]వారు ఆయా పట్టణముల ద్వారా వెళ్లుచు, యెరూషలేములో నున్న అపోస్తలులును పెద్దలును నిర్ణయించిన విధులను గైకొనుటకు వాటిని వారికి అప్పగించిరి. [5]గనుక సంఘములు విశ్వాసమందు స్థిరపడి, అనుదినము లెక్కకు విస్తరించుచుండెను.

2 తిమోతి 1 : 1-5

> [1]క్రీస్తు యేసునందున్న జీవమును గూర్చిన వాగ్దానమునుబట్టి దేవుని చిత్తమువలన క్రీస్తు యేసు అపోస్తలుడైన పౌలు ప్రియకుమారుడగు తిమోతికి శుభమని చెప్పి వ్రాయునది. [2]తండ్రియైన దేవునినుండియు మన ప్రభువైన క్రీస్తు యేసు నుండియు కృపయు కనికరమును సమాధానమును కలుగును గాక. [3-5]నా ప్రార్థనలయందు ఎడతెగక నిన్ను జ్ఞాపకము చేసికొనుచు, నీ కన్నీళ్లను తలచుకొని, నాకు సంపూర్ణానందము కలుగుటకై నిన్ను చూడవలెనని రేయింబగలు అపేక్షించుచు, నీయందున్న నిష్కపటమైన విశ్వాసమును జ్ఞాపకము చేసికొని, నా పితురాచార ప్రకారము నిర్మలమైన మనస్సాక్షితో నేను సేవించుచున్న దేవుని యెడల కృతజ్ఞుడనైయున్నాను. ఆ విశ్వాసము మొదట నీ అవ్వయైన లోయిలోను నీతల్లియైన యునీకేలోను వశించెను, అది నీయందు సహ వసించుచున్నదని నేను రూఢిగా నమ్ముచున్నాను.

1. *తిమోతి* పరిచయము, అపో.కా. 16 : 1-4
   ఎ. ఆయన యేసుక్రీస్తు నందు ఒక *విశ్వాసి*, 1 వ.
   బి. *పరస్పర భేదము* కలిగిన గృహములో ఆయన పెరిగెను, 1 వ.
   సి. ఆయన *మంచిపేరు* కలిగిన మనుష్యుడు, 2 వ.
   డి. క్రీస్తు పరిచారకునిగా తన జీవితమంతటిని *సమర్పించుటకు* సంకల్పించిన వ్యక్తి, 3 వ.

2. *రెండవ తిమోతి* పత్రికకు ఉపోద్ఘాతము, 2 తిమోతి 1 : 1-5
   ఎ. పత్రిక *రచయిత*, 1 వ.
   బి. పత్రిక *పొందుకొనువారు*, 2 వ.
   సి. పౌలు యొక్క *కృతజ్ఞతాభావము*, 3-5 వ.

**అనుదిన జీవితానికి అన్వయింపు :**
ఈ ఉపోద్ఘాతములో సమర్పించబడిన రెండుజీవితాలు : తిమోతి మరియు పౌలును మనము చూడవచ్చును. వారి జీవితాల నుండి కలుగు సవాలును మనము తీసుకోవాలి. మర్త్యమైన శరీరుల నోటి ద్వారా దేవుడు దీనిని మాట్లాడుచున్నాడు. అపోస్తలుడైన పౌలు యొక్క ఆంతర్యము రెండవతిమోతి పత్రికలో బయలుపరచబడుచున్నది. 1వ వచనములో జీవిత వాగ్దానమును గూర్చి మాట్లాడుచున్నాడు. సాతానుడు మంచిగానే వాగ్దానముచేసి, భ్రష్టమైనది ఇస్తాడు. ఘనత నిస్తాను అంటాడు గాని, అవమానము నిస్తాడు. సంతోషమును వాగ్దానము చేసి, బాధను మిగుల్చుతాడు. జీవమును వాగ్దానము చేస్తాడు గాని మరణాన్ని ఇస్తాడు (ఉదా : ఆదాము, అవ్వ). అయితే క్రీస్తు వాగ్దానము చేసిన ప్రకారము నెరవేర్చును. ఆయన సన్నిధి మరియు శాంతి అనెడి ఆయన బహుమానములు మన హృదయాలను, మన గృహములను ఆశీర్వదిస్తాయి. మనము పొందుకొనే వాటిలో ఎప్పటికీ శ్రేష్ఠమైనది ఇదియే. నీ జీవితమును క్రీస్తుకు సమర్పించుకొనుట ద్వారా దేవుని యొక్క సన్నిధి, మరియు సమాధానమును అనుభవిస్తున్నావా?

# నీలోనున్న వరమును ప్రజ్వలింపజేయుట

**ఉపోద్ఘాతము :** మన విశ్వాసమును పూర్తిగా ప్రభువైన యేసునందు ఉంచుట ద్వారా నీ జీవితములోనున్న భయము తీసివేయబడునని ఈ లేఖన భాగములో మనము చూడవచ్చును.

2 తిమోతి 1 : 6-11

> 6ఆ హేతువు చేత నా హస్త నిక్షేపణము వలన నీకు కలిగిన దేవుని కృపావరము ప్రజ్వలింపచేయవలెనని నీకు
> జ్ఞాపకము చేయుచున్నాను. 7దేవుడు మనకు శక్తియు ప్రేమయు,ఇంద్రియ నిగ్రహమును గల ఆత్మనే యిచ్చెను గాని
> పిరికితనముగల ఆత్మనియ్యలేదు. 8కాబట్టి నీవు మన ప్రభువు విషయమైన సాక్ష్యమును గూర్చియైనను, ఆయన ఖైదీనైన
> నన్ను గూర్చియైనను సిగ్గుపడక, దేవుని శక్తిని బట్టి సువార్త నిమిత్తమైన శ్రమానుభవములో పాలివాడవై యుండుము.
> 9-10మన క్రియలను బట్టి కాక తన స్వకీయ సంకల్పమునుబట్టియు, అనాది కాలముననే క్రీస్తు యేసునందు మనకు
> అనుగ్రహింపబడినదియు, క్రీస్తు యేసను మన రక్షకుని ప్రత్యక్షత వలన బయలుపరచబడినదియు నైన తన కృపనుబట్టియు,
> మనలను రక్షించి పరిశుద్ధమైన పిలుపుతో ఆయన మనలను పిలిచెను. ఆ క్రీస్తుయేసు, మరణమును నిరర్థకము చేసి
> జీవమును అక్షయతను సువార్తవలన వెలుగులోనికి తెచ్చెను. ఆ సువార్త విషయములో నేను ప్రకటించువాడను గాను
> అపోస్తలుడను గాను, బోధకుడను గాను, నియమింపబడితిని.

క్రీస్తును మహిమపరచే జీవితము యొక్క ఏడు గుణ లక్షణములు :

1. దేవుడు మనకిచ్చిన ఆత్మీయ కృపావరము (వరములను) మన జీవితాలలో బయలుపరచబడాలి, 6వ
2. మన జీవితములు *భయముతో* గడుపుటకంటే *శక్తిచేత* గుణపరచబడాలి, 7వ
3. మన జీవితములు *ప్రేమచేత* గుణపరచబడాలి, 7వ
4. మన జీవితములు *స్వయం - క్రమశిక్షణ* చేత గుణపరచబడాలి, 7వ
5. మన జీవితములు *సువార్త* విషయములో *సిగ్గుపడనక్కరలేదు,* 8వ
6. మన జీవితములు *పరిశుద్ధ జీవితము* చేత గుణపరచబడాలి, 9-10వ
7. మన జీవితములు క్రీస్తుకు *సాక్షులుగా* ఉండుటచేత గుణపరచబడాలి, 11వ

**అనుదిన జీవితానికి అన్వయింపు :**

మనము అంతరంగికముగా ఉండిన దాని ప్రకారమే బాహ్యముగా కూడ కనపరచుకొందుము. సువార్త వెలుగును మరియు జీవమును తెచ్చునని జ్ఞాపకముంచుకొనండి మరియు మనము క్రీస్తులో మాత్రమే కనుగొనగలిగిన ఆ వెలుగు మరియు జీవములో నడచుకోవాలి. విశ్వాసము కొరకు నీవు పోరాడుచుండగా యేసు నీతో పాటు నడుచుటకు ఎంతో ఇష్టపడుచున్నాడు. యేసు దయచేసిన వెలుగు మరియు జీవములో నీవు నడచుచున్నావా, ఒకవేళ లేకపోతే, సంపూర్ణమైన తన సన్నిధిని అనుభవించకుండా నీకు ఆటంకము కలిగించుచున్నదేమిటి ?

# నేను ఒప్పించబడుచున్నాను.

**ఉపోద్ఘాతము :** నమ్మదగిన వానిపైన లేక దానియందు మనము నమ్మకముంచుతున్నామా ? అనే ప్రశ్నను ఈ లేఖన భాగములో మనము చూడవచ్చును.

2 తిమోతి 1 : 12-18

> 12ఆ హేతువు చేత ఈ శ్రమలను అనుభవించుచున్నాను గాని, నేను నమ్మిన వాని ఎరుగుదును గనుక సిగ్గుపడను;
> నేను ఆయనకు అప్పగించిన దానిని రాబోవుచున్న ఆ దినము వరకు ఆయన కాపాడగలడని రూఢిగా నమ్ముకొనుచున్నాను.
> 13క్రీస్తుయేసునందుంచవలసిన విశ్వాస ప్రేమలు కలిగినవాడవై, నీవు నా వలన వినిన హితవాక్య ప్రమాణమును
> గైకొనుము; 14నీకు అప్పగింపబడిన ఆ మంచి పదార్థమును మనలో నివసించు పరిశుద్ధాత్మవలన కాపాడుము.
> 15ఆసియలోని వారందరు నన్ను విడిచిపోయిరను సంగతి నీ వెరుగుదువు; వారిలో ఫుగెల్లు హెర్మొగెనే అనువారున్నారు.
> 16-17ప్రభువు ఒనేసిఫోరు ఇంటి వారియందు కనికరము చూపునుగాక. అతడు రోమాకు వచ్చినప్పుడు నాసంకెళ్లను
> గూర్చి సిగ్గుపడక శ్రద్ధగా నన్ను వెదకి, కనుగొని, అనేక పర్యాయములు ఆదరించెను. 18మరియు అతడు ఎఫెసులో
> ఎంతగా ఉపచారము చేసెనో అదినీవు బాగుగా ఎరుగుదువు. ఆ దినమునందు అతడు ప్రభువువలన కనికరము
> పొందునట్లు ప్రభువు అనుగ్రహించును గాక.

1. యేసుక్రీస్తులో పౌలు యొక్క సంపూర్ణ *నిశ్చయత,* 12 వ.
   పౌలు వ్యక్తిగత జీవితములో ఐదు విషయాలు :
   i. *వ్యక్తిగత సాక్ష్యము*
   ii. *వ్యక్తిగత జ్ఞానము*
   iii. *వ్యక్తిగత విశ్వాసము*
   iv. *వ్యక్తిగత ఒప్పుకోలు*
   v. *వ్యక్తిగత సమర్పణ*

2. తిమోతికి పౌలు ఇచ్చు సవాలు, 13-14 వ.

3. నమ్మకత్వమునకు ఒక పురికొల్పు, 15-18 వ.
   ఏ. *విడచివెళ్లిన* వారు, 15 వ.
   బి. *నమ్మకముగా* నిలవబడిన వారు, 16-18 వ.

**అనుదిన జీవితానికి అన్వయింపు :**
మన చుట్టూ ఉన్నవారి జీవితాలలో ఒక వైరుధ్యమును వీలునుబట్టి కలుగజేయవచ్చును. ఒనేసిఫోరు పౌలును చేర్చుకొనినట్లు మన చుట్టూ ఎవరైతే అవసరతలో ఉన్నారో వారిని పరిచర్య ద్వారా చేర్చుకొనవచ్చును. ఇతరులలో అటువంటి సమర్పణను పరిశీలించుట ద్వారా మంచి నైతిక స్వభావమును మనము నేర్చుకొనగలము. అనుకరించడానికి పౌలు యొక్క ప్రవర్తన యోగ్యమైనది. ధైర్యవంతమైన పట్టుదల, సిగ్గుపడని శ్రమానుభవము, మరియు ఆత్మయందు తగ్గింపు విషయములో తాను మాదిరినుంచెను. "నేను క్రీస్తును పోలి నడుచుకొనుచున్న ప్రకారము మీరును నన్ను పోలి నడుచుకొనుడి" అని తాను చెప్పెను. దీనిని మనము చెప్పగలమా ?

# రాజును సేవించుటకు సహకారము ఆవశ్యకము

**ఉపోద్ఘాతము :** పాపమునుండి మనము క్షమించబడినందున, రాజును సేవించుటయందు మిగుల ఆసక్తి కలిగియుండాలని ఈ లేఖన భాగములో చూడవచ్చును.

2 తిమోతి 2 :1-7

> [1]నా కుమారుడా, క్రీస్తు యేసునందున్న కృపచేత బలవంతుడవు కమ్ము. [2]నీవు అనేక సాక్షుల యెదుట నావలన వినిన సంగతులను ఇతరులకును బోధించుటకు సామర్థ్యము గల నమ్మకమైన మనుష్యులకు అప్పగింపుము. [3]క్రీస్తు యేసు యొక్క మంచి సైనికునివలె నాతో కూడ శ్రమను అనుభవించుము. [4]సైనికుడెవడును యుద్ధమునకు పోవునప్పుడు, తన్ను దండులో చేర్చుకొనిన వానిని సంతోష పెట్టవలెనని యీ జీవన వ్యాపారములలో చిక్కుకొనడు, [5]మరియు జెట్టియైన వాడు పోరాడునప్పుడు, నియమ ప్రకారము పోరాడకుంటే వానికి కిరీటము దొరకదు. [6]పాటుపడిన వ్యవసాయకుడే మొదట ఫలములలో పాలు పుచ్చుకొనవలసిన వాడు. [7]నేను చెప్పుమాటలు ఆలోచించుకొనుము; అన్ని విషములయందు ప్రభువు నీకు వివేకమనుగ్రహించును.

ఫలవంతమైన పరిచర్య యొక్క నాలుగు దృశ్యములు :

1. *గృహనిర్వాహకులు* 1-2 వ.
   - ఎ. *క్రీస్తు కృపయందు* బలవంతుడగుట వలన *ఫలవంతమైన సేవ కలుగుతుంది*, 1 వ.
   - బి. మనము *నేర్చుకొనినది* ఇతరులకు *బోధించుట* వలన ఫలవంతమైన సేవ కలుగుతుంది, 2 వ.
2. *సైనికుడు* 3-4 వ.
   - ఎ. ఫలవంతమైన సేవ *పట్టుదల* వలన కలుగుతుంది, 3 వ.
   - బి. ఫలవంతమైన సేవ *పరిశుద్ధ జీవితము* వలన కలుగుతుంది, 4 వ.
   - సి. ఫలవంతమైన సేవ ప్రభువును *ప్రపథమముగా* *ఆనందింపజేయుటలో* ఉంది, 4 వ.
3. *క్రీడాకారుడు*, 5 వ.
   - ఎ. ఫలవంతమైన సేవ *క్రమశిక్షణ* వలన కలుగుతుంది, 5 వ.
   - బి. ఫలవంతమైన సేవ *తగ్గింపువలన* కలుగుతుంది, 5 వ.
4. *వ్యవసాయకుడు*, 6 వ.
   - ఎ. ఫలవంతమైన సేవ *పాటుపడుటవలన* కలుగుతుంది, 6 వ.
   - బి. ఫలవంతమైన సేవలో *ప్రతిఫలము* ఉంటుంది, 6 వ.

**అనుదిన జీవితానికి అన్వయింపు :**

7వ వచనములో "ఆలోచించుకొనుము" అనే మాట ఆయా విషయాలను ఒక క్రమపద్ధతిలో అమర్చుట అని అర్థము నిచ్చుచున్నది. ఈ నాల్గింటిని సవివరముగా పోల్చి తాత్పర్యమును గ్రహించి వివేకముతో అన్వయించుకొనుట కొంచెము క్లిష్టమైన సంగతే. తన సంరక్షణలో ఒకని క్రైస్తవ జీవితము శ్రేష్ఠమైన దానిని వెంబడించాలని పౌలు బలవంతము చేయుచున్నాడు. ఈ సత్యములను వ్యక్తిగతముగా అన్వయించుకొనుట ఎంతో ప్రాముఖ్యము. క్రీస్తు కొరకు విజయవంతముగా సేవ చేయుటకు ఉద్దేశ్యపూర్వకమైన భక్తి మరియు స్థిరమైన క్రమశిక్షణ ఉండాలి. దేవుని యొద్దనుండి కష్టమైన వాటిని పొందినప్పుడు కూడా వాటిని స్వీకరించడానికి క్రీస్తు వైపు తెరువబడిన హృదయములు కలిగియుండాలి. చాలాసార్లు, కష్టములు, శోధనలు కలిగినప్పుడు ప్రజలు దేవుని నుండి వెనుతిరుగుతారు. ఆయన దయలేనివాడని నిందిస్తారు. మన శోధనలలో కూడా దైవికమైన ఉద్దేశ్యమును దేవుడు కలిగియున్నాడని వారు గ్రహించరు. ప్రభువుతో నున్న మన నడకలో, నిశ్చయతకు, భద్రతకు, వ్యక్తిగత ఎదుగుదలకు మరియు ఒక విజయవంతమైన పరిచర్యకు విధేయత అనునది ఒక మార్గముగానున్నది. ఉదాహరణలుగా పౌలు మనముందు ఉంచిన ఈ నాల్గింటిలో నీవు ఎట్లున్నావు ?

# యేసు క్రీస్తును జ్ఞాపకము చేసికొనుము

**ఉపోద్ఘాతము :** ప్రజలు ప్రభువైన యేసుక్రీస్తుతో రక్షణ సంబంధములోనికి వచ్చుట పౌలు యొక్క ప్రగాఢమైన అభీష్టమైయున్నది, అటువంటి అభీష్టమును మనము కలిగియుండాలని ఈ లేఖన భాగములో మనము చూడవచ్చును.

2 తిమోతి. 2 : 8-13

> [8]నా సువార్త ప్రకారము, దావీదు సంతానములో పుట్టి మృతులలో నుండి లేచిన యేసుక్రీస్తును జ్ఞాపకము చేసికొనుము.
> [9]నేను నేరస్థుడనై యున్నట్టు ఆ సువార్త విషయమై సంకెళ్లతో బంధింపబడి శ్రమపడుచున్నాను, అయినను దేవుని
> వాక్యము బంధింపబడి యుండలేదు. [10]అందుచేత ఏర్పరచబడిన వారు నిత్యమైన మహిమతో కూడ క్రీస్తు యేసు
> నందలి రక్షణ పొందవలెనని నేను వారికొరకు సమస్తము ఓర్చుకొనుచున్నాను. [11]ఈ మాట నమ్మదగినది, ఏదనగా
> -మనమాయనతో కూడ చనిపోయినవారమైతే ఆయనతో కూడ బ్రదుకుదుము. [12]సహించినవారమైతే ఆయనతో
> కూడ ఏలుదుము ఆయనను ఎరుగమంటే మనలను ఆయన యెరుగననును. [13]మనము నమ్మదగని వారమైనను,
> ఆయన నమ్మదగినవాడుగా ఉండును; ఆయన తన స్వభావమునకు విరోధముగా ఏదియుచేయలేదు.

1. ఒక సైనికుడు తన సేనాధిపతిని మహిమపరచును, 8-9 వ.
   జ్ఞాపకము చేసికొనుటకు మూడు విషయాలు :
   i. *యేసుక్రీస్తు యొక్క వంశావళి*
   ii. *యేసక్రీస్తు పునరుత్థానము*
   iii. *దేవుని వాక్యము ప్రకటించబడుట*

2. ఒక సైనికుడు సైన్యమంతటిని గూర్చి ఆలోచించును, 10 వ.

3. ఒక సైనికుడు తన సైన్యాధిపతిని నమ్మును, 11-13 వ.
   ఎ. నిశ్చయమైన *బహుమానము*, 11-12 వ.
   బి. *ఆత్మలను* పోగొట్టుకొనే విషయమును గూర్చిన హెచ్చరికలు 12-13 వ.

**అనుదిన జీవితానికి అన్వయింపు :**

యేసు క్రీస్తే సువార్త యొక్క జయోత్సాహమైన అంశము. యేసుక్రీస్తును మనము జ్ఞాపకము చేసుకుంటే, సువార్త శ్రమలవలన చల్లార్చబడదు. యేసుక్రీస్తును మనము జ్ఞాపకము చేసికొనినప్పుడు, ఆయన మన లోతైన గాయములను, మన గొప్పవైన పొరపాట్లను తీసివేయును మరియు వాటిని మహిమకరమైనవి గాను, జయకరమైనవి గాను మార్చును. నీ యొక్క మిక్కిలి, భాదాకరమైన ఓటములు తన మహిమ ఘనతల కొరకు ఉపయోగించుకొనునని ఆయనను నీవు నమ్ముతూ, నమ్మకమైన సైనికునిలా ఆయనను నీవు సేవించుచున్నావా ?

# సత్య వాక్యమును సరిగా ఉపదేశించుట

**ఉపోద్ఘాతము :** మనము ఏది నమ్ముచున్నామో అది ప్రాముఖ్యమని మరియు మనము నమ్మేది మన జీవితాన్ని ప్రభావితము చేస్తుంది అనే విషయాన్ని పౌలు బోధిస్తున్నట్లు ఈ లేఖన భాగములో మనము చూడవచ్చును.

2 తిమోతి 2 : 14-19

> 14విసువారిని చెరుపుటకే గాని మరి దేనికిని పనికిరాని మాటలను గూర్చి వాదము పెట్టుకొనవద్దని, ప్రభువు ఎదుట
> వారికి సాక్ష్యమిచ్చుచు ఈ సంగతులను వారికి జ్ఞాపకము చేయుము. 15దేవుని యెదుట యోగ్యునిగాను, సిగ్గుపడనక్కర
> లేని పనివానిగాను, సత్య వాక్యమును సరిగా ఉపదేశించువాని గాను నిన్ను నీవే దేవునికి కనుపరచుకొనుటకు జాగ్రత్త
> పడుము. 16అపవిత్రమైన వట్టి మాటలకు విముఖుడవై యుండుము. 17అట్టిమాటలాడువారు మరి యెక్కువగా భక్తి
> హీనులగుదురు. 18కొరకు పుండు ప్రాకినట్టు వారిమాటలు ప్రాకును, వారిలో హుమెనైయును ఫిలేతును ఉన్నారు;
> వారు – పునరుత్థానము గతించెనని చెప్పుచు సత్యమువిషయము తప్పిపోయి, కొందరి విశ్వాసమును చెరుపుచున్నారు.
> 19అయినను దేవుని యొక్క స్థిరమైన పునాది నిలుకడగా ఉన్నది. – ప్రభువు తన వారిని ఎరుగును అనునదియు –
> ప్రభువు నామమును ఒప్పుకొను ప్రతివాడును దుర్నీతి నుండి తొలగిపోవలెను. అనునదియు దానికి ముద్రగా ఉన్నది.

అబద్ధబోధకులను ఎదుర్కోనుటకు ఐదు సోపానములు :

1. సత్యమును జ్ఞాపకము చేసుకొనండి, 14 వ.
2. విభేదములు తెచ్చు వాదములను తృణీకరించు, 14 వ.
3. సత్య వాక్యమును సరిగా ఉపదేశించుటలో *శ్రద్ధ* కలిగియుండు, 15 వ.
   శ్రద్ధ కలిగి యుండుట మూడువిషయాలపై కేంద్రీకృతమై యుంటుంది.
   i. *దేవుని యెదుట యోగ్యతను వెదకుటకు మనము ఆశ కలిగి యుండాలి.*
   ii. *సత్య వాక్యమును ధ్యానించుటలో మనము శ్రద్ధ కలిగి ఉండాలి.*
   iii. *సత్య వాక్యమును సరిగా మనము ప్రకటించాలి.*
4. సత్యమునుండి నిత్యము *తొలగిపోవువారిని విడచిపెట్టుము*, 16-18 వ.
5. దేవుని వాక్యమనెడి స్థిరమైన పునాదిపైన ప్రతిఫలింప జేయాలి, 19 వ.

**అనుదిన జీవితానికి అన్వయింపు :**
ఈ మధ్యనే భూమి మీద సంభవించిన భూకంపములు, మరియు సునామీలు పునాదులు ఎంత బలముగా ఉండాలనే విషయాన్ని దృష్టాంతములుగా తెలుపుతున్నాయి. వాక్యమనే స్థిరమైన పునాదియే మనము నిర్మించుకొనుచున్న క్రైస్తవ జీవితానికి పునాది. దేవుని యెదుట యోగ్యునిగా కనబడునట్లు మనము వాక్యమును ధ్యానించెదము ఏలయనగా విశ్వాసానికి ఇది ప్రాముఖ్యమైన పోరాటము. దేవుని వాక్యములో నీవు కట్టబడుటకు ఎంత సమయమును నీవు వెచ్చిస్తున్నావు?

# యౌవనేచ్ఛలనుండి పారిపోవలసిన ప్రాముఖ్యత

**ఉపోద్ఘాతము :** తన రాజ్య పరిచర్యలో ఉపయోగించబడే పాత్రలుగా మనము ఉండాలని దేవుడు కోరుతున్నట్లు ఈ లేఖన భాగములో మనము చూడవచ్చును.

2 తిమోతి 2 : 20-26

> [20]గొప్పయింటిలో వెండిపాత్రలును బంగారు పాత్రలును మాత్రమే గాక కఱ్ఱవియు మంటివయు కూడ ఉండును.
> వాటిలో కొన్ని ఘనతకును కొన్ని ఘనహీనతకును వినియోగింపబడును. [21]ఎవడైనను వీటిలో చేరక తన్నుతాను
> పవిత్రపరచుకొనిన యెడల వాడు పరిశుద్ధపరచబడి, యజమానుడు వాడుకొనుటకు అర్హమై ప్రతి సత్కార్యమునకు
> సిద్ధపరచబడి, ఘనత నిమిత్తమైన పాత్రయై యుండును. [22]నీవు యౌవనేచ్ఛలనుండి పారిపొమ్ము, పవిత్ర హృదయులై
> ప్రభువునకు ప్రార్థన చేయువారితో కూడ నీతిని విశ్వాసమును ప్రేమను సమాధానమును వెంటాడుము. [23]నేర్పులేని
> మూఢుల వితర్కములు జగడములను పుట్టించునని యెరిగి అట్టివాటిని విసర్జించుము. [24-26]సత్యవిషయమైన అనుభవ
> జ్ఞానము వారికి కలుగుటకై, దేవుడొకవేళ ఎదురాడువారికి మారుమనస్సు దయచేయును; అందువలన సాతాను తన యిష్టము చొప్పున చెరపట్టిన వీరు వాని యురిలోనుండి తప్పించుకొని మేలుకొనెదరేమో అని,ప్రభువు యొక్క దాసుడు అట్టివారిని సాత్వికముతో శిక్షించుచు, జగడమాడక అందరియెడల సాధువుగాను బోధింప సమర్థుడుగాను, కీడును సహించువాడుగాను ఉండవలెను.

క్రీస్తు రాజ్యస్థాపనకు ఉపయోగపడుటకు ఆరు సూత్రాలు :

1. మనము <u>పవిత్రపరచుకొనిన పాత్రలవలె</u> ఉండాలి, 20-21 వ.

2. మనము <u>యౌవనేచ్ఛలనుండి</u> పారిపోవాలి, 22 వ.

3. మనము <u>నీతియుక్తమైన</u> కార్యములు చేయాలి, 22 వ.

4. మనము అవివేకమైన <u>జగడములను</u> నివారించాలి, 23 వ.

5. మనము ఆత్మయందు <u>సాత్వికతను</u> కలిగియుండాలి, 24 వ.

6. మనము <u>మారు మనస్సు</u> పొందినవారిని నడిపించాలి, 25-26 వ.

**అనుదిన జీవితానికి అన్వయింపు :**

26 వ వచనంలో “చెరపట్టబడిన” అనే మాట యుద్ధరంగములో నుండి ఖైదుగా తీసుకువెళ్లువానిని సూచిస్తుంది. అప్రమత్తముగా లేని ఆత్మలను పట్టుకొనుటకు సాతానుడు చిక్కులు పెట్టును. వారు వివేచనా జ్ఞానము లోకి వచ్చుట దుష్టునికి ఇష్టముండదు. ఆత్మీయ అంధకారములోను, బంధకములలోను వారిని ఉంచుట వాడుకోరును. మనమిప్పుడు గొప్ప ఆత్మీయ పోరాటములో ఉన్నాము, అయితే మన హృదయములు మరియు మన చేతులు శుభ్రపరచబడినప్పుడే ఆయన మనలను ఉపయోగించుకొనగలడు. మన యౌవనేచ్ఛలను మనము విడచిపెట్టుకొనినట్లయితే, ఇతరులను విడిపించుటకు దేవుడు మనలను ఉపయోగించుకొనుటకు ఇష్టపడతాడు. పరిశుద్ధమైన జీవితము లేకపోతే మన సేవ అంతయూ ఉపయోగము లేనిది. యేసు (పశ్చాత్తాపము, వాక్యము ద్వారా) నిన్ను శుద్ధీకరించుటకు నీవు ప్రతిదినము ఆయనను అనుమతించుచున్నావా ? దేవుని రాజ్యము స్థాపించుటలో అడ్డుపడుచున్న వారి యౌవనేచ్ఛలనుండి ఇతరులు తప్పించబడులాగున వారికి నీవు సహాయము చేయుచున్నావా ?

# మనము అంత్య దినములలో జీవించుచున్నామా ?

**ఉపోద్ఘాతము :** ఏ సమయములోనైనా అగస్మాత్తుగా రానున్న మన రక్షకుడు కొరకు మనము ఆయత్తపడి సిద్ధముగా ఉండాలని ఈ లేఖనములో మనము చూడవచ్చును.

2 తిమోతి 3 : 1-7

> [1]అంత్యదినములలో అపాయకరమైన కాలములు వచ్చునని తెలిసికొనుము. [2]ఏలాగనగా మనుష్యులు స్వార్థప్రియులు
> ధనాపేక్షులు బింకములాడువారు అహంకారులు దూషకులు తల్లిదండ్రులకు అవిధేయులు కృతజ్ఞత లేనివారు అపవిత్రులు
> [3]అనురాగ రహితులు అతిద్వేషులు అపవాదకులు అజితేంద్రియులు క్రూరులు సజ్జన ద్వేషులు [4]ద్రోహులు మూర్ఖులు
> గర్వాంధులు దేవునికంటే సుఖానుభవము నెక్కువగా ప్రేమించువారు, [5]పైకి భక్తిగల వారివలె ఉండియు దానిశక్తిని
> ఆశ్రయించని వారునై యుందురు. ఇట్టివారికి విముఖుడవై యుండుము. [6]పాపభరితులై నానా విధములైన దురాశలవలన
> నడిపింపబడి, యెల్లప్పుడును నేర్చుకొనుచున్నను, [7]సత్యవిషయమైన అనుభవజ్ఞానము ఎప్పుడును పొందలేని అవివేక
> స్త్రీల యొక్క యిండ్లలో చొచ్చి, వారిని చెరపట్టుకొని పోవువారు వీరిలో చేరినవారు.

1. కష్టతరమైన సమయాలు ముందు ఉన్నాయి, 1 వ.
2. మన ప్రత్యర్థులు మోసపూరితమైనవారు, 2-7 వ.
   - ఎ. మోసపుచ్చు లేక మోసపూరితమైన వారి లక్షణములు, 2-5 వ.
   - బి. మోసపూరితముగా మార్చబడిన వారు, 6-7 వ.
     - i. పాపభరితులైన స్త్రీలు, 6 వ.
     - ii. అవివేకులైన వారు , 7 వ.

**అనుదిన జీవితానికి అన్వయింపు :**

మన గుణము మన ప్రవర్తనను నిర్ధారిస్తుంది. మన క్రియలను బట్టి మనమేమై యున్నామో తెలియును. స్వార్థముతోకూడిన జీవితము సమస్త దుష్కార్యములను మరియు ఒక అసమతుల్యమైన జీవితమును కలుగజేస్తుంది. ఆయనను ఎరుగులాగున మరియు ప్రేమించులాగున చేయు దేవుడు మాత్రమే ఈ లోకము యొక్క పాపము నుండి మనలను కాపాడును. లోకములో దుష్టత్వము నిండియున్నది. ఈ దుష్టత్వాన్ని మన సమాజములు ధైర్యముగా, బలవంతమైన మార్గాలలో అంగీకరించి, ప్రోత్సహించుచున్నాయి. అనివార్యముగా బయలుపర్చబడిన దేవుని ఉద్దేశ్యము కొరకు ఎదురుచూడాలి. తుదకు దేవుని ఉద్ధేశ్యమేమనగా, ఈ విశ్వమంతటిలో ఆయన మహిమ ప్రత్యక్షపరచబడాలి. ఏది సత్యమో, ఏది అసత్యమో, దేవుని వాక్యము చూపుతుంది. దేవుని క్రియలు రూపించబడక మునుపు లేదా నెరవేర్చబడకమునుపు వాటిని తీర్పుతీర్చకూడదు, అయితే కేవలము ఆయనపై వేచియుండాలి. మనము ఇప్పుడు అంత్యదినములలో జీవించవచ్చు. కేవలం దేవుడు మాత్రమే తన సమయము ఎరుగును. నశించిపోతున్న, మరణించుచున్న లోకము నీలో యేసును చూచులాగున, యేసును ప్రతిబింబించే జీవితము నీవు జీవిస్తున్నావా ?

# క్రీస్తు మహిమకై శ్రమలనుభవించుట

**ఉపోద్ఘాతము :** శ్రమల విషయమై మన ప్రతిస్పంధన, ప్రభువైన యేసుక్రీస్తుతో మనకున్న విశ్వాసపు అనుభవమును ప్రతిబింబింప జేస్తుంది అనే విషయాన్ని ఈ లేఖన భాగములో మనము చూడవచ్చును.

2 తిమోతి 3 : 8-13

> [8]యన్నే, యంబ్రే అనువారు మోషేను ఎదిరించినట్టు వీరును చెడిన మనస్సు కలిగి విశ్వాసవిషయములో భ్రష్టులై
> సత్యమును ఎదిరింతురు. [9]అయినను వారి అవివేకమేలాగు తేటపడెనో ఆలాగే వీరిది కూడ అందరికి తేటపడును
> గనుక వీరు ఇక ముందుకు సాగరు. [10]అయితే నీవు నా బోధను నాప్రవర్తనను నా ఉద్ధేశమును నా విశ్వాసమును నా
> దీర్ఘశాంతమును నాప్రేమను నా ఓర్పును, [11]అంతియొకయ ఈ కొనియ లుస్త్ర అను పట్టణములలో నాకు కలిగినట్టి
> హింసలను ఉపద్రవములను, తెలిసికొనిన వాడవై నన్ను వెంబడించితివి. అట్టి హింసలను సహించితిని గాని, వాటన్నిటిలో
> నుండి ప్రభువునన్ను తప్పించెను. [12]క్రీస్తు యేసునందు సద్భక్తితో బ్రదుక నుద్దేశించు వారందరు హింస పొందుదురు.
> [13]అయితే దుర్జనులును వంచకులును ఇతరులను మోసపరచుచు తామును మోసపోవుచు అంతకంతకు చెడిపోవుదురు.

1. ఇద్దరు <u>వంచకుల</u> చారిత్రిక దృష్టాంతము, 8-9 వ.
   యన్నే, యంబ్రే అనువారు.
2. యెరుకయైన పౌలు యొక్క <u>అనుభవము</u>, 10-11 వ.
3. <u>వ్యతిరేఖతను</u> పొందుట నిశ్చయము, 12-13 వ.
   - ఎ. <u>సద్భక్తి</u> యొక్క ప్రతిఫలము, 12 వ.
   - బి. <u>మోసపరచువారు</u> పొందు ప్రతిఫలము, 13 వ.

**అనుదిన జీవితానికి అన్వయింపు :**
శ్రమలను ఏవిధముగా సహించాలో, జయించాలో క్రైస్తవత్వము మనకు బోధిస్తుంది. క్రీస్తు యొక్క మాదిరిని వెంబడించుటలో శ్రమలను జయించు తాళపు చెవిని కనుగొనవచ్చును. చెడ్డవ్యక్తుల సహవాసమును మనము నివారించాలి, దుష్టత్వమును లేదా దురలవాట్లను విడచిపెట్టి, మనలను భద్రపరచి, మితములో బెట్టు దేవుని కృపలో నడవాలి. దైవికమైన జీవితము జీవించుటకు ఇవియే తాళపుచెవులు. మనము విశ్వాస పోరాటము పోరాడచుండగా, ఉద్దేశ్యపూర్వకమైన ఆత్మీయ పోరాటములో ఉన్నామన్న సంగతిని మనము మరువకుందుము. నీవు యేసుక్రీస్తు కొరకు శ్రమపడవలసి వస్తే, నీ చేతికి దేవుడు అప్పగించిన వనరులన్నిటిని ఉపయోగించుకొనుచున్నావా ?

# అంతర్జాతీయ రహదారి - పరలోకానికి విశాల మార్గము

ఉపోద్ఘాతము : యేసుక్రీస్తు ద్వారా నిత్యజీవితములోనికి బైబిలు గ్రంథము నడిపిస్తుంది మరియు అది క్రైస్తవుల యొక్క జీవిత నమూనా అని ఈ లేఖన భాగములో చూడవచ్చును.

2 తిమోతి 3 : 14-17

> [14]క్రీస్తు యేసునందుంచవలసిన విశ్వాసము ద్వారా రక్షణార్థమైన జ్ఞానము నీకు కలిగించుటకు శక్తిగల పరిశుద్ధ లేఖనములను బాల్యము నుండి నీ వెరుగుదువు గనుక, [15]నీవు నేర్చుకొని రూఢియని తెలిసికొన్నవి యెవరివలన నేర్చుకొంటివో ఆ సంగతి తెలిసికొని, వాటియందు నిలుకడగా ఉండుము. [16-17]దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము, ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పుదిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది.

ఆత్మీయ ఎదుగుదల మరియు పరిపక్వతకు నాలుగు సూత్రాలు :

1. మనము నేర్చుకొనిన విషయాలయందే కొనసాగాలి, 14 వ.
2. మనము లేఖనములను *వివేకముతో* అన్వయించుకోవాలి, 15 వ.
3. మనము లేఖనముల యొక్క *అధికారము* క్రింద ఉండాలి, 16 వ.

   లేఖనముల యొక్క అధికారము క్రింద నుండుట గూర్చి ఐదు విషయాలు :

   i. లేఖనముల యొక్క *మూలకర్త* ను మనము గుర్తించాలి.
   ii. లేఖనములు *సిద్ధాంతపరమైన ఉపదేశమునకు* ప్రయోజనకరమై యున్నవని గుర్తించాలి.
   iii. లేఖనములు *ఖండించుటకు* ప్రయోజనకరమై యున్నవని గుర్తించాలి.
   iv. లేఖనములు *తప్పుదిద్దుటకు* ప్రయోజనకరమై యున్నవని గుర్తించాలి.
   v. లేఖనములు *నీతియందు* శిక్షచేయుటకు ప్రయోజనకరమై యున్నవని గుర్తించాలి.
4. ఆయన సేవలో మనము *సంపూర్ణులమగుటయే* దేవుని *అభీష్టమని* మనము గుర్తించాలి. 17 వ.

**అనుదిన జీవితానికి అన్వయింపు :**

వేరొక విధమైన ప్రాధాన్యతలు, మరియు విలువలతో మన హృదయములను, మన జీవితములను తిరిగి రూపించుట దేవుని అభీష్టము. మన క్రైస్తవ యాత్రలో బలము కలుగజేయుటకు దేవుడిచ్చు రెండు వనరులు ఏవనగా, దేవుని వాక్యము మరియు ఇతరుల యొక్క జీవితాలు. ధృడమైన నమ్మకముతో మనము లేఖనముల వైపు తిరగవచ్చు. దేవుని వాక్యముతో సహవాసము చేయుట ద్వారా మనము సంపూర్ణులమగుదుము మరియు ప్రభువైన యేసుక్రీస్తుతో దగ్గరగానడిచే అనుభవములోనికి వెళ్లుదుము. ఆయన వాక్యమును అన్వయించుకొనుటకు మరియు ఆయన వాక్యనుసారముగా జీవించుటకు కావలసిన శక్తిని పొందుటకు, దేవుడు మనకు పరిశుద్ధాత్మను సహాయముగా నిచ్చెను. కావున ప్రశ్నఏమనగా, "సత్యమంతటిలోనికి, నిన్ను నడిపించులాగున ఆయనను అనుమతించి, ఆత్మానుసారముగా నడచుచున్నావా" ?

# బాగుగా ముగించుట

**ఉపోద్ఘాతము :** ప్రభువు కొరకు నమ్మకముగా మనము జీవించినట్లయితే, పరలోకపు ప్రతిఫలము విషయమై నిశ్చయత కలిగి మరణించుదమని ఈ లేఖన భాగములో చూడవచ్చును.

2 తిమోతి 4 : 1-6

[1]దేవుని యెదుటను సజీవులకును మృతులకును తీర్పు తీర్చు క్రీస్తు యేసు ఎదుటను, ఆయన ప్రత్యక్షత తోడు ఆయన
రాజ్యము తోడు, నేను ఆనబెట్టి చెప్పునదేమనగా [2]వాక్యమును ప్రకటించుము; సమయమందును అసమయమందును
ప్రయాసపడుము; సంపూర్ణమైన దీర్ఘశాంతముతో ఉపదేశించుచు ఖండించుము గద్దించుము బుద్ధి చెప్పుము. [3]ఎందుకనగా
జనులు హితబోధను సహింపక, దురద చెవులు గలవారై తమస్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకులను తమ
కొరకు పోగు చేసికొని, [4]సత్యమునకు చెవినియ్యక కల్పనా కథల వైపునకు తిరుగు కాలమువచ్చును. [5]అయితే నీవు
అన్ని విషయములలో మితముగా ఉండుము, శ్రమపడుము సువార్తికుని పనిచేయుము, నీ పరిచర్యను సంపూర్ణముగా
జరిగించుము. [6]నేనిప్పుడే పానార్పణముగ పోయబడుచున్నాను, నేను వెడలిపోవు కాలము సమీపమైయున్నది.

1. స్థిరమైన ప్రవర్తన కొరకై ఆజ్ఞాపించుట, 1-5 వ.
   - ఎ. ఆజ్ఞ యొక్క మూలము,1 వ.
   - బి. తిమోతి *ప్రకటించుటకు* ఆజ్ఞఇచ్చుట, 2 వ.
   - సి. *ఆజ్ఞ* ఇచ్చుటకు హేతువు, 3-4 వ.
   - డి. తిమోతికి *వ్యక్తిగత ఆజ్ఞ*, 5 వ.

2. *సంపూర్ణమైన యడబాటు* యొక్క ప్రతిఫలము, 6 వ.
   రెండు దృష్టాంతములు :
   - i. *ఒక పానార్పణముగ పోయబడుట*
   - ii. *ఒక ఓడ లంగరును పైకెత్తునట్లు వెడలిపోవుట*

**అనుదిన జీవితానికి అన్వయింపు :**

తర్వాత తరమువారికి సువార్త పరిచర్య అందించుట ప్రాముఖ్యమనే సంగతిని ఈ వాఖ్య భాగములో మనము చూడవచ్చును. తరువాత తరమువారు ఆత్మీయ లక్ష్యములను బాగుగా ముగించులాగున ప్రేరేపించవలసిన అవసరతమనకున్నది. అందువలన ఇప్పుడున్న ఈ తరము వారిని క్రీస్తు మహిమార్థము శక్తియు, ఆశీర్వాదము కలిగిన దేవుని సన్నిధిని హత్తుకొని క్రీస్తు సువార్తను మోసుకుపోయే వారిగా ఉండులాగున వారిని మేలుకొల్పాలి. మనము నిత్య విలువలు మరియు నిత్య ప్రతిఫలములు కొరకు జీవించాలి. మనము ఆవిధముగా చేసినప్పుడు, కొన్ని మరణకరమైనవి అనుభవించినప్పటికి, పౌలు ఆనందించి, నిరీక్షించినట్లు మనము కూడ ఆనందము, నిరీక్షణ కలిగియుందాము. క్రైస్తవులుగా వివిధ సమూహముల వారికి దేవుని శుభవార్తను ప్రకటించుటకు దేవుని బలమును, అధికారమును మరియు ఆశీర్వాదమును మనము ఆశించుదాము. నమ్మకమైన బోధ అన్ని సమయాలలో అన్ని దోషములకు విరుగుడులాంటిది. బోధకుడు తన పరిచర్యలో ఎల్లప్పుడు నిత్యత్వపు ఉద్దేశ్యము కలిగి ఉండాలి. క్రీస్తే నీ రక్షణకు మూలమని భావించి, ఆయన కొరకు పానార్పణముగ పోయబడుటకు నీవు సిద్ధముగా నున్నావా ?

# మనము ముగింపునకు వచ్చుచున్నాము

**ఉపోద్ఘాతము :** దేవునికి మనకు సమీపముగా ఏ శత్రువు రానేరదు, తుదకు మరణము కూడా సమీపించదు అని ఈ లేఖన భాగములో చూడవచ్చును.

2 తిమోతి 4 : 7-15

> [7]మంచిపోరాటము పోరాడితిని, నా పరుగు కడముట్టించితిని, విశ్వాసము కాపాడుకొంటిని. [8]ఇకమీదట నా కొరకు
> నీతికిరీటముంచబడియున్నది. ఆ దినమందు నీతిగల న్యాయాధిపతియైన ప్రభువు అది నాకును, నాకు మాత్రమే
> కాకుండ తన ప్రత్యక్షతను అపేక్షించువారికందరికిని అనుగ్రహించును. [9]నా యొద్దకు త్వరగా వచ్చుటకు ప్రయత్నము
> చేయుము. [10]దేమా యిహలోకమును స్నేహించి నన్ను విడచి థెస్సలొనీకకు వెళ్లెను, క్రేస్కే గలతీయకును తీతు
> దల్మతియకును వెళ్లిరి, [11]లూకా మాత్రమే నాయొద్ద ఉన్నాడు. మార్కును వెంటబెట్టుకొని రమ్ము, అతడు పరిచారము
> నిమిత్తము నాకు ప్రయోజనకరమైన వాడు. తుకికును ఎఫెసునకు పంపితిని. [12-13]నీవు వచ్చునప్పుడు నేను త్రోయలో
> కర్పునొద్ద ఉంచివచ్చిన అంగీని పుస్తకములను, ముఖ్యముగా చర్మపు కాగితములను తీసికొనిరమ్ము. [14]అలెక్సంద్రు
> అను కంచరివాడు నాకు చాల కీడుచేసెను, అతని క్రియలచొప్పున ప్రభువతనికి ప్రతిఫలమిచ్చును; [15]అతని విషయమై
> నీవును జాగ్రత్తగా ఉండుము, అతడు మా మాటలను బహుగా ఎదిరించెను.

1. పౌలు ఒక్కసారి <u>వెనక్కి</u> చూస్తున్నాడు, 7 వ.
   మూడు దృష్టాంతములు :
   - i. *<u>సైనికుని నిదర్శనము చూపుచున్నాడు</u>*
   - ii. *<u>పరుగెత్తు వాని నిదర్శనము చూపుచున్నాడు</u>*
   - iii. *<u>గృహనిర్వహకుని నిదర్శనము చూపుచున్నాడు.</u>*

2. పౌలు ఒక్కసారి <u>ముందుకు</u> చూస్తున్నాడు, 8 వ.

3. *<u>శ్రద్ధ కలిగి</u>*, *<u>నమ్మకముగా</u>* ఉండాలని పౌలు సవాలు విసరుతున్నాడు, 9-15 వ.
   ఆరు విషయాలలో సవాలు :
   - i. పౌలు యొద్దకు వచ్చుటకు *<u>శ్రద్ధ కలిగియుండుట</u>*, 9 వ.
   - ii. ఈ *<u>లోకము</u>* యొక్క ఆకర్షణలకు జాగ్రత్తవహించుట, 10 వ.
   - iii. *<u>ఒంటరితనములో</u>* ఉండే ప్రమాదమును గ్రహించుట, 10 వ.
   - iv. నీ *<u>ఓటమి</u>* నీ జీవితములో చివరి సందేశముగా ఉండకూడదు, 11 వ.
   - v. *<u>భౌతికమైన</u>* మరియు *<u>ఆత్మీయమైన</u>* ఏర్పాట్లు చేయుట మరువవద్దు, 12-13 వ.
     - ఎ. *<u>భౌతిక ఏర్పాట్లు</u>*
     - బి. *<u>ఆత్మీయ ఏర్పాట్లు</u>*
   - vi. *<u>వాక్యమును</u>* *<u>ఎదిరించు</u>* వారిని గూర్చి జాగ్రత్తగా ఉండుము, 14-15 వ.

**అనుదిన జీవితానికి అన్వయింపు :**
తన శిరచ్ఛేధమునకు తాను సమీపించుచుండగా, యేసుక్రీస్తు కొరకు భారముతో తాను జీవితమును వెనక్కిచూచుకొని, 8వ వచనములో పౌలు పరలోక ప్రతిఫలము కోసము నిరీక్షించుటను మనము చూడవచ్చును. ఈ లేఖన భాగములో పౌలు తీవ్రమైన ఒంటరితనములోఉన్నాడు. తన ఆత్మీయత తన భౌతిక మనస్తాపమును తగ్గించలేకపోయినది. తన ధైర్యము, మరియు స్వాతంత్ర్యము తన యొక్క సామాజిక ఒంటరితనమును,దు:ఖమును రూపుమాపలేకపోయినాయి. మన తోటి మానవులతో మనకున్న సంబంధములు అనగా సాధారణ పద్ధతులైన సంభాషణ, వ్యక్తిగత అభివృద్ధి అనేవి, తనకున్న సహజాతీతమైన జ్ఞానము చేత తక్కువ చేయబడ లేదు. అయినప్పటికీ, పౌలు తన రక్షకుడును, ప్రభువునైన యేసుక్రీస్తును స్తుతించుచు, ఆనందించుచు మరణించెను. దేవుని మహిమకొరకు సంపూర్ణముగా జీవించెను మరియు మనము విశ్వాసము కొరకు పోరాడుచుండగా, పౌలు యొక్క జీవితము మనందరికి ఈ దినమున చాలా ప్రేరణ. ఆయన మాదిరి, మరియు పత్రికలు ఇప్పటికీ జీవితాలను మార్చుతున్నాయి. విశ్వాసము, నమ్మకత్వములో గొప్ప మాదిరిగా సొత్తుగా ఇచ్చుచున్నాడు. నీవు ఇప్పుడు ప్రయాణము చేయుచున్న మార్గములో కొనసాగితే ఎటువంటి మాదిరిని నీవు వెనుకకు విడచిపెడుతున్నావు ?

# పరలోకము కొరకు ఆతురతతో ఉన్నారా ?

**ఉపోద్ఘాతము :** జీవితములో కలుగు శోధనలు, కష్టములు, పరలోక ఆనందముతో ఏమాత్రము సరితూగలేవు అనే విషయాన్ని ఈ లేఖన భాగములో మనము చూడవచ్చును.

2 తిమోతి 4 : 16-22

> [16]నేను మొదట సమాధానము చెప్పినప్పుడు ఎవడును నా పక్షముగా నిలువలేదు, అందరు నన్ను విడిచిపోయిరి; ఇది
> వారికి నేరముగా ఎంచబడకుండును గాక. [17]అయితే నా ద్వారా సువార్త పూర్ణముగా ప్రకటింపబడు నిమిత్తమును,
> అన్య జనులందరును దాని విను నిమిత్తమును,ప్రభువు నా ప్రక్క నిలిచి నన్ను బలపరచెను గనుక నేను సింహము
> నోట నుండి తప్పింపబడితిని. [18]ప్రభువు ప్రతి దుష్కార్యము నుండి నన్ను తప్పించి తన పరలోక రాజ్యమునకు
> చేరునట్లు నన్ను రక్షించును. యుగయుగములు ఆయనకుమహిమ కలుగును గాక, ఆమెన్. [19]ప్రిస్కకును అకులకును
> ఒనేసిఫోరు ఇంటివారికిని నా వందనములు. [20]ఎరస్తు కొరింథులో నిలిచిపోయెను. త్రోఫిము రోగియైనందున అతని
> మిలేతులో విడచివచ్చితిని. [21]శీతాకాలము రాకమునుపు నీవు వచ్చుటకు ప్రయత్నము చేయుము. యుబూలు, పుదే,
> లిను, క్లౌదియయు సహోదరులందరును నీకు వందనములు చెప్పుచున్నారు. [22]ప్రభువు నీ ఆత్మకు తోడైయుండును
> గాక. కృప మీకు తోడైయుండును గాక.

1. క్రీస్తును దృష్టించుటలో నీ పరిస్థితులు నీకు ఆటంకముగా ఉండనీయవద్దు, 16-17 వ.
2. పౌలు అనుభవించిన దీవెనకరమైన *నిశ్చయత*, 18 వ.
   ఎ. దుష్కార్యము నుండి తప్పించబడుటను గూర్చిన *నిరీక్షణ*, 18 వ.
   బి. కాపాడే దేవుని కృపలో *నమ్మకము*, 18 వ.
   సి. దేవుని మహత్యమును *మహిమపరచుట*, 18 వ.
3. తన మంచి స్నేహితులకు పౌలు తెలుపుచున్న వ్యక్తిగత *శుభములు*, 19-21 వ.
4. మహోన్నతుడైన తన దేవునికి పౌలు తెలుపుచున్న చివరి *ఆశీర్వచనము*, 22 వ.

**అనుదిన జీవితానికి అన్వయింపు :**
పౌలు, తన భూ సంబంధమైన శోధనలనుండి విడుదల పొందలేదు, గాని ఈ భూసంబంధమైన శోధనలు తనను నిత్య గృహములోనికి కొనిపోయెను. ఆయన చివరి ప్రార్థన; "కృప మీకు తోడైయుండును గాక" (22వ), ప్రార్థన యొక్క నిజ మూలముగా ఉన్నది. మన ప్రార్థనలకు ఏ విధముగా జవాబు ఇవ్వాలో దేవునికి మనము చెప్పనవసరం లేదు గాని, మన జీవితాలను ప్రార్థనలో ఆయనకు సమర్పించుదుము. తన ప్రజలకు దేవుని కృప పూర్తిగా ఉచితము. దేవుని యొక్క కార్యములన్నియు తన కృప మరియు విస్తారమైన తన కనికరము నుండి కలుగుచున్నవి. తన ప్రజలకు దేవుడు ఎంతోమంచివాడు మరియు దాతృత్వము గల యజమానుడు. మనము విధేయతతో నడుస్తూ, క్రీస్తుతో సహవాసము చేయునప్పుడు, నమ్మశక్యము కాని కార్యములు మనద్వారా ఆయన చేయగలడు. నీ సంగతి ఏమిటి - పరలోకములో నుండుటకు ఆతురత కలిగియున్నావా ?

# చివరి ఆజ్ఞ

మొదటి, రెండవ తిమోతి పత్రికలపై పరిశీలనయైయున్న, **విశ్వాస సంబంధమైన మంచిపోరాటము పోరాడుము**, ముగింపునకు వచ్చియుండగా, మీరు ప్రభువైన యేసుతో దగ్గరగా నడుచుచూ, ఎదుగు విషయములో సవాలు చేయబడియున్నారని నేను నమ్ముచున్నాను. ఈ వాఖ్యాన కూర్పులు, జీవిత అన్వయింపులు మీ ఆత్మీయ నడకకు సహాయముగా ఉంటుందని నేను భావిస్తున్నాను. మీతో పాటు నేను విడచిపెట్టాలనుకున్న చివరి తలంపు దివ్యమైన దేవుని వాక్యము గూర్చినదే. గత 25 సంవత్సరాలకు పైగా అద్భుతమైన విధానములో తన వాక్య పరిచర్యను దేవుడు ఆశీర్వదించుట నేను చూచుచున్నాను. దేవుడు తన సంఘమును సస్యభరితమైన పొలము (మౌంట్ ప్లాజెంట్ మరియు ట్వినింగ్, మిచిగన్) మరియు వేర్వేరు సంస్కృతులు, వేర్వేరు తెగలు (పిస్కాట్‌వే, నూజెర్సీ) గల ప్రాంతములో అభివృద్ధి చేయుట చూచుచున్నాను. తన వాక్యము సరియైన విధముగా, స్పష్టముగా, ప్రకటించబడినప్పుడు దేవుని శక్తి బలముగా విడుదల చేయబడుతుందని నేను నమ్ముచున్నాను.

పరిశుద్ధ లేఖనములో అతిపెద్ద అధ్యాయము 119వ కీర్తన, ఇది అంతయు దేవుని వాక్యము గూర్చి తెలుపుతుంది. దీనిని పోగొట్టుకొనవద్దు. సాంస్కృతిక, ఆచార సాంప్రదాయాలు వేరైనా, అది దేవుని వాక్యపు శక్తిని గూర్చి మరియు దేవుని వాక్యము స్పష్టముగా ప్రకటించుట ద్వారా విడుదలగు దేవుని సమృద్ధిని గూర్చినదైయున్నది. ఈ దినములలో ప్రసార సాధనాల ద్వారా మనోల్లాసము కలిగించు ఇతర పద్ధతులద్వారా ఒక సమూహామును ఆకర్షించి సంఘమును స్థాపించు శోధనలో మనమున్నాము. అయితే, ఆత్మాభిషేకము కలిగిన దేవుని వాక్యబోధ మాత్రమే యేసుక్రీస్తు సంఘమునకు స్థిరమైన పునాది అని నేనునమ్ముచున్నాను. సజీవ వాక్యమైన యేసుక్రీస్తు యనెడి పునాదిపైన, మరియు లిఖితపూర్వకమైన వాక్యమైన పరిశుద్ధ బైబిలు పునాదిపైన మనము దానిని నిర్మించాలి. ఈ దినములలో అన్ని రకములైన వాక్య సందేశాలను పొందుచున్నాము గాని అన్నిటికంటే బైబిలు వాక్యము మిక్కిలి ప్రాముఖ్యమైనదని మాత్రము మరువవద్దు. ఇది నిజముగా పరలోకము నుండి వచ్చిన "వాక్య సందేశము".

మీరు విశ్వాస సంబంధమైన మంచిపోరాటము పోరాడుచుండగా, పౌలు తిమోతికి ఇచ్చిన సవాలునే నేను మీకు ముగింపుగా సవాలు చేస్తున్నాను. 2 తిమోతి 4:2లో పౌలు ఇట్లు చెప్పుచున్నాడు, " వాక్యమును ప్రకటించుము; సమయమందును అసమయమందును ప్రయాసమడుము; సంపూర్ణమైన దీర్ఘశాంతముతో ఉపదేశించుచు ఖండించుము గద్దించుము బుద్ధి చెప్పుము". పౌలు యొక్క సూచనలు మనస్సులో భద్రము చేసికొనుచు ఇటువంటి శ్రమదినాలలో విశ్వాస సంబంధమైన మంచి పోరాటము పోరాడునప్పుడు దేవుడు తన రాజ్యస్థాపనకు గొప్పకార్యములు జరిగించుచు మహిమపొందును గాక.

యేసు చెప్పెను, "నేనే మార్గమును, సత్యమును, జీవమును, నా ద్వారానే తప్ప యెవడును తండ్రియొద్దకు రాడు" (యోహాను 14:6). రోమా 10 : 9-10లో పౌలు మనకు దీనిని జ్ఞాపకము చేయుచున్నాడు, "యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయము యందు విశ్వసించినయెడల, నీవు రక్షించబడుదువు. ఏలయనగా నీతి కలుగునట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును, రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును". ఈ వాఖ్యాన కూర్పులను చదువుతూ, ఇంకను యేసుక్రీస్తును సొంత రక్షకునిగా అంగీకరించకపోతే, తన కుమారునితో రక్షణ సహవాసములోనికి రావలసిన అవసరతను గూర్చి దేవుడు నీతో మాటలాడితే నాతో పాటు ఈ చిన్న ప్రార్థన చేయమని నిన్ను ఆహ్వానించుచున్నాను.

ప్రియమైన యేసు ప్రభువా,

నా పాపముల నిమిత్తము నీవు కలువరి సిలువలో మరణించావని నమ్ముచున్నాను. నేను పాపినని గ్రహించి, నా పాపముల నిమిత్తము పశ్చాత్తాప పడుతున్నాను. నేను రక్షించబడు నట్లు నీవు పునరుత్థానుడవైనావని నమ్ముచున్నాను. నా హృదయములో అన్ని విగ్రహాలను విసర్జించి, రక్షణ నిమిత్తము కేవలము నీ యందే నా విశ్వాసము ఉంచుచున్నాను. నేను చేయవలసినది చేయులాగున, నా జీవితములో పాపము పై విజయము పొందులాగున నీ పరిశుద్ధాత్మను నా జీవితములోనికి పంపించుము. నా పాపములు క్షమించి, నిత్యజీవము నాకిచ్చినందులకు వందనములు. బలము మరియు నడిపింపు కొరకై ప్రతిదినము నీవైపు చూచుటకు నాకు సహాయము చేయుము.

యేసు నామములో ప్రార్థిస్తున్నాను, ఆమెన్

**ఆయన చేసిన గొప్పకార్యములను బట్టి దేవునికే మహిమ కలుగును గాక !**

# రచయిత గూర్చి

పాస్టర్ రిచ్ సివో, న్యూజెర్సీలో నున్న న్యూ దరహోమ్ చాపెల్‌కు 2004 సెప్టెంబరు నుండి కాపరిగా ఉంటున్నారు. ఆయన న్యూజెర్సీలోని ట్రెంటన్‌లో పెరిగారు. ఆయన మూడున్నర సంవత్సరములు పెన్సిల్వేనియాలోని నైరుతి బాగములోను మరియు న్యూజెర్సీకి రావటానికి ముందు 15 సంవత్సరములు మిచిగన్‌లోను పరిచర్య చేశారు.

మిచిగన్‌లో, పాస్టర్ సివో గారు రెండు సంఘములలో పరిచర్య చేసారు. మిచిగన్‌లో తాను పరిచర్య చేసిన 15 సంవత్సరములలో రెండు సంఘములలో ప్రధాన కాపరిగా పరిచర్య చేయుట మాత్రమే గాక, ఆయన వృత్తిరీత్యా అనుమతి పొందిన సలహాదారుడు. ట్వినింగ్, మిచిగన్, లో సొంత కౌన్సిలింగ్ సెంటర్ పెట్టకముందు 9-1/2 సంవత్సరములు ఫ్యామిలీ లైఫ్ కౌన్సిలింగ్ సెంటర్ (మిడ్‌ల్యాండ్, మిచిగన్) లో ఆయన పనిచేసారు. మిచగన్‌లో తన చివరి సంవత్సరములో, "సిటిజన్స్ ఫర్‌ది ప్రొటెక్షన్ ఆఫ్ మ్యారెజ్" నకు దేశ ప్రతినిధిగా పనిచేశారు.

న్యూ దరహోమ్ చాపెల్ సంఘకాపరిగా ఉంటూనే, తిమోతి క్రిష్టియన్ స్కూలు పాలనా సభ్యునిగా 3 సంవత్సరములు పనిచేసారు. జనవరి, 2011 నుండి న్యూ ఈజిప్టులో నున్న "చైల్డ్ ఇవాంజిలిజమ్ ఫెలోషిప్ ఆఫ్ న్యూజెర్సీ" కి, స్టేట్ బోర్డ్ డైరక్టర్‌గా పనిచేయుచున్నారు. దానికి ముందు ఆయన గుడ్‌న్యూస్ క్లబ్బులో స్థానిక పాఠశాలలో చైల్డ్ ఇవాంజిలిజమ్ ఫెలోషిప్ తరపున పిల్లలను రక్షణలో నడిపించుటకు సలహాదారుగా పనిచేశారు. ప్రస్తుతము  ఆయన "మినిస్టీరియల్ అలయెన్స్ ఆఫ్ మిడిల్‌సెక్స్ కంట్రీ" కొరకు చురుకుగా పనిచేయుచున్నారు.

పాస్టర్ సివో, న్యూ దరహోమ్ చాపెల్ సేవా పరిచర్య ద్వారా క్రీస్తు ప్రత్యేకతను ఈ భూమియందు కలుగజేయాలని ఎంతో భారము,  దర్శనము కలిగియున్నారు. ఆత్మల సంపాదన, ఇతర దేశములలో, పొరుగు రాజ్యాలలో సువార్త ప్రకటన గూర్చి ఆయనకున్న పట్టుదల వలన, ప్రభువు అవకాశములను దయచేయుచుండగా పరిచారకులు, పరిచర్య సంస్థలు ద్వారా దేవుని రాజ్యము వ్యాపింపజేయుటకు సంఘమును సిద్ధము చేయుచున్నారు.

ఆయా దేశములలో క్రీస్తు మహిమపరచబడునట్లు అనేక దేశములలో ఉన్న సువార్త సేవా సంస్థలు మరియు విశ్వాసులతో భాగసామ్యము చేయుచున్నారు. జనవరి, 2011లో డిజైరింగ్ గాడ్ పరిచర్యతో మరియు ఆపరేషన్ మొబలైజేషన్ పరిచర్యతో కలసి జాన్ పైపర్ వ్రాసిన, "యేసుక్రీస్తును రుచి చూచి ఎరుగుట" అనే పుస్తకము తెలుగు అనువాదము చేయుటలో న్యూ దరహోమ్ సంఘస్తులు భాగసామ్యమగునట్లు కృషి చేసారు. ఈ అనువాదము పూర్తయిన తరువాత, వివిధ ప్రాంతములలో నున్న తెలుగు-మాట్లాడే వారికి ఆయన ఈ పుస్తకమును ఇవ్వనున్నారు.

పాస్టర్ సివో గారు ఫిలడెల్ఫియా బైబిల్ యూనివర్సిటీ (బైబిలు శాస్త్రములలో) పట్టభద్రులయ్యారు, మరియు గ్రాడ్యేట్ ఆఫ్ లిబర్టీ యూనివర్సిటీ లో (మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ ఇన్ కౌన్సిలింగ్) పట్టభద్రులయ్యారు. ఆయన, తన భార్య డెబ్బీ గత 30 సంవత్సరాలుగా వైవాహిక జీవితాన్ని కొనసాగిస్తున్నారు మరియు వారు నలుగురు పిల్లలు మరియు ఇద్దరు మనుములతో ఆశీర్వదించబడి యున్నారు.

వ్యక్తిగతముగా వ్రాసుకొనుట కొరకు

వ్యక్తిగతముగా వ్రాసుకొనుట కొరకు

వ్యక్తిగతముగా వ్రాసుకొనుట కొరకు